# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ గురువారం, 31 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 03 పేజీలు 08 వెల : 6/-


# ఉచితాల కోసం కొత్త డిస్కమ్

- ప్రభుత్వ సబ్సిడీలన్నీ దానికే బదలాయింపు
- ఇప్పుడున్న రెండు డిస్కంల రేటింగ్స్ పెంచాలి
- విద్యుత్ సంస్కరణలు అమలు చేయాలి
- సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఇంధనశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణల్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. దానిలో భాగంగా రాష్ట్రంలో మరో కొత్త డిస్కం (విద్యుత్ పంపిణీ సంస్థ)ను ఏర్పాటు చేయాలని చెప్పారు. వ్యవసాయ ఉచిత విద్యుత్, గృహజ్యోతిలో భాగంగా అందించే 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు, కాలేజీలు సహా ఇతర ఉచిత విద్యుత్ పథకాలన్నీకొత్త డిస్కమ్ పరిధిలోకే తీసుకురావాలని సూచించారు. దానికోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఇంధనశాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం, ఇంధన, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎమ్ స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, టీజీజెన్‌కో సీఎమ్‌డీ హరీశ్, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ వరుణ్‌రెడ్డి, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం, టీజీరెడ్కో వీసీఎమ్‌డీవీ అనీల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కమ్ పరిధిని నిర్ణయించాలని సూచించారు. దీనివల్ల ఇప్పుడున్న రెండు డిస్కంల పనితీరు మెరుగుపడుతుందనీ, జాతీయ స్థాయిలో రేటింగ్స్ పెరుగుతాయని చెప్పారు. ఇప్పుడున్న టీజీఎస్పీడీసీఎల్, టీజీఎస్పీడీసీఎల్ సంస్థలు పూర్తిగా వాణిజ్య విద్యుత్ కార్యకలాపాలు చేపడుతాయనీ, కొత్త డిస్కమ్ ప్రభుత్వ సబ్సిడీతో నడుస్తూ, విద్యుత్ నిర్వహణ చేపడుతుందని తెలిపారు. దీనిపై వెంటనే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు సంస్కరణ లు అమలు చేయక తప్పదని స్పష్టంచేశారు. డిస్కమ్‌ల పునర్వ్యస్థీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడున్న రుణభారం తగ్గించుకోవాలని అన్నారు. దానికోసం ప్రస్తుతం పదిశాతం ఉన్న వడ్డీ భారాలను 6 శాతానికి తగ్గించుకొనేలా రుణాల రీ షెడ్యూలింగ్ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్‌ప్లాంట్లు ఏర్పాటు చేయాలనీ, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను కలెక్టర్లకు అప్పగించాలని సూచించారు. ఈ పనుల్ని యుద్ధప్రాతిపదికగా చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయానికి సౌర విద్యుత్ అందించాలనీ, దానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని చెప్పారు. దీనికోసం ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ సమన్వయంతో పనిచేయాలన్నారు. సచివాలయంలో వాహనాల పార్కింగ్ కోసం సోలార్ రూఫ్ టాప్ షెడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందిర సోలార్ గిరి జల వికాసం పథకాన్ని రాష్ట్రంలోని అన్ని గిరిజన, ఆదివాసీ తండాలు, ఏజెన్సీ ఏరియాల్లో యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని ఆదేశించారు. మూడేండ్లలో 2 లక్షల 10వేల మంది ఎస్టీ రైతులకు ఈ పథకం వర్తింపజేయాలనీ, 6 లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను అందించే లక్ష్యాన్ని చేరుకోవాలని చెప్పారు.

### జీఎస్టీ ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)ల ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో వాణిజ్య పన్నుల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. జీఎస్టీ పరిధిలోని సంస్థలు సక్రమంగా పన్ను చెల్లించేలా చూడాలని సూచించారు. అదే సమయంలో చెల్లింపుదారులకు సంబంధించి అనుమానాలు, సందేహాల నివృత్తికి కాల్‌సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సెంటర్ జీఎస్టీ ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలి నిర్వహణలో ఏఐను వినియోగించుకోవాలని తెలిపారు. జీఎస్టీ, ఇతర పన్నుల విషయంలో పొరుగు రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి మేలైన విధానాలను స్వీకరించాలని సూచించారు. పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాలయాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమీక్షలో సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, వాణిజ్య పన్నుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, వాణిజ్య పన్నుల శాఖ డైరెక్టర్ హరిత తదితరులు పాల్గొన్నారు.



## పసిఫిక్‌లో అలకల్లోలం

- 8.8 తీవ్రతతో భూకంపం
- రష్యా, అమెరికా, జపాన్ తదితర దేశాల్లోభూ ప్రకంపనలు..
- సునామీ హెచ్చరికలు.. 12 అడుగుల ఎత్తులో ఎగసిపడుతున్న రాకాసి అలలు.. సురక్షిత ప్రాంతాలకు ప్రజల తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
తూర్పు ఆసియా తీర ప్రాంతంముఖ్యంగా పసిఫిక్ మహా సముద్ర పశ్చిమ తీరంలో రిక్టర్ స్కేలుపై 8.8 తీవ్రతతో బుధవారం తీవ్ర భూకంపం సంభవించింది. దీంతో రష్యా, అమెరికా, జపాన్ తదితర దేశాలకు సునామీ హెచ్చరికలు, అడ్వైజరీలు జారీ అయ్యాయి. సముద్రపు అలలు కాలిఫోర్నియా తీరాన్ని తాకాయి. భూకంపం కారణంగా రష్యాలోని కురిల్ దీవులు, జపాన్ ఉత్తర ప్రాంతంలోని అతి పెద్ద ద్వీపం హక్కైడో, హవాయి తీరంలో సునామీ ప్రభావం కన్పిస్తోంది. ఇండోనేషియా, మలేసియా దేశాలకు కూడా సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. సునామీ అలలను వీక్షించేందుకు ఎవరూ తీర ప్రాంతం వద్దకు వెళ్లవద్దని అమెరికా జాతీయ వాతావరణ సేవల విభాగం ప్రజలను హెచ్చరించింది. ఫొటోలు తీసేందుకు కూడా ప్రయత్నించొద్దని తెలిపింది. లంగారా ద్వీపాన్ని తాకిన తర్వాత సునామీ అలలు టోఫినోకు చేరుకుంటాయని, ఆ తర్వాత అలల తాకిడి పెరుగుతుందని అధికారులు తెలిపారు. సునామీ హెచ్చరికల నేపథ్యంలో మెరీనాలు, బీచ్‌లు, సముద్రానికి సమీపంలోని ప్రాంతాలలో ప్రజలను ఖాళీ చేయించాలని సూచించారు. కమ్చట్కా ద్వీపకల్పంలో సంభవించిన భూకంపం 1952 తర్వాత వచ్చిన అత్యంత శక్తివంతమైన ఉపద్రవమని నిపుణులు చెబుతున్నారు. మరిన్ని ప్రకంపనలు రావచ్చునని, వాటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.5గా ఉండవచ్చునని వారు అంచనా వేశారు. మార్కెస్వాస్ దీవులను సునామీ అలలు నాలుగు మీటర్ల ఎత్తున తాకవచ్చునని ఫ్రెంచ్ పాలినేసియా ప్రజలను హెచ్చరించింది. ఒరేగాన్ సరిహద్దుకు దక్షిణంగా పదిహేను మైళ్ల దూరంలో ఉన్న క్రెస్సెంట్ పట్టణాన్ని మూడున్నర అడుగుల ఎత్తన సునామీ అలలు ముంచెత్తాయి. మరోవైపు సునామీ హెచ్చరికలను జారీ చేసిన కాంబోడియా ప్రభుత్వం పసిఫిక్ తీరం వెంబడి ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించింది. బీచ్‌లను మూసివేశారు. హవాయి అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వరదనీటిని గమనిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచిస్తున్నారు.

## నైసార్ భూమిపై నజర్

### జీఎస్ఎల్‌వీ-ఎఫ్16 ప్రయోగం విజయవంతం..



భారతదేశం దేశానికి చెందిన ఇస్రో, అమెరికా కు చెందిన నాసా సంయుక్తంగా అభివృద్ధి చేసిన భూమి పరిశీలన ఉపగ్రహాన్ని జీఎస్ ఎల్వీ రాకెట్ ద్వారా విజయవంతంగా ఖచ్చితమైన కక్షలో ప్రవేశపెట్టాయి. భారత అమెరికా అంతరిక్ష సహకారంలో ఇదో ముందడుగు. జియోసిక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఇస్రోకు చెందిన జీఎస్ఎల్ వి ఎఫ్ -16 దాదాపు 19 నిముషాల ప్రయాణం, దాదాపు 745 కిలోమీటర్ల తర్వాత నిస్సార్- నాసా- ఇస్రో సింథటిక్ ఎపర్చర్ రాడార్ ( నిసార్) ఉపగ్రహాన్ని ఉద్దేశించిన సన్ సింక్రోనస్ సోలార్ ఆర్బిట్ (ఎస్ఎస్పిఓ)లోకి ప్రవేశపెట్టింది. జీఎస్ ఎల్ వి నిర్దేశిత కక్ష్యలోకి నిసార్ ను విజయవంతంగా ప్రవేశపెట్టిందని ఇస్రో ప్రకటించింది. నిసార్ ఉపగ్రహం భూమిని స్కాన్ చేసి, 12 రోజుల వ్యవధిలో అన్ని వాతావరణ పరిస్థితులను, పగలు రాత్రీ డేటాను అందిస్తుంది. విస్తృత శ్రేణి పరీక్షలను నిర్వహిస్తుంది. భూమి, భూ వాతావరణం, పర్యావరణ వ్యవస్థలు, మంచు కరిగిపోవడానికి కారణాలు, సముద్ర ప్రాంతాలను అధ్యయనం చేయడం నిస్సార్ మిషన్ ప్రాథమిక లక్ష్యాలు. అమెరికా, భారతీయ సైన్స్ నిపుణులకు ఈ సమాచారం ఎంతగానో భవిష్యత్ పరిశోధనలకు తోడ్పడుతుందని భావిస్తున్నారు. జీఎస్ఎల్ వి -ఎఫ్ -16 దాదాపు 2,383 కిలోల బరువుగల నాసా %-% ఇస్రో సింథటిక్ ఎపర్చర్ రాడార్(సిరార్) ఉపగ్రహాన్ని దాని ఉద్దేశించిన కక్ష్యలోకి విజయవంతంగా , ఖచ్చితంగా ప్రవేశపెట్టినట్లు ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. వారాయణన్ ప్రకటించారు. అన్నివాహన వ్యవస్థలు నిర్దేశించినట్లు గానే సాధారణంగా పని చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోని మొట్టమొదటి డ్యూయల్ %-% బ్యాండ్ రాడార్ ఉపగ్రహం నిస్సార్ ను మోసుకెళ్లే జీఎస్ ఎల్ వి-ఎఫ్ 16 రాకెట్ ను భారతదేశం విజయవంతంగా ప్రయోగించడం పట్ల కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఇది తుపానులు, వరదలు వంటి విపత్తుల కచ్చితమైన సమాచారం నిర్వహణలో గేమ్ ఛేంజర్ గా అభివర్ణించారు.

## 25శాతం సుంకాలు

- రష్యాతో లావాదేవీల నేపథ్యంలో అదనంగా పెనాల్టీ విధింపు
- భారత్ వైఖరిలో మార్పు లేనందునే నిర్ణయం
- అత్యధికంగా సుంకాలు విధిస్తున్న దేశాల్లో ఒకటని అమెరికా
- ట్రంప్ నిర్ణయంపై భారత్ తక్షణ సమీక్ష కేంద్రమంత్రులు జైశంకర్, పీయూష్ గోయల్ భేటీ ఉన్నతాధికారులతో సమీక్ష



వాషింగ్టన్ : భారత్ తమకు అత్యంత కావల్సిన మిత్రదేశమే. అ యితే అన్ని విషయాలను లెక్కలోకి తీసుకుని భారతదేశంపై ఇ ప్పుడు 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా ప్రకటించారు. ఆగస్టు 1వ తేదీ అంటే శుక్రవారం నుంచే ఇవి అన్ని రకాల సరుకులపై పడుతా యి. ఇంతకాలం భారత్‌కు కూడా టారీఫ్‌లపై పిడుగు పాటు వార్తలు వెలువరిస్తూ వస్తున్న ట్రంప్ ఇప్పుడు పిడుగులు కురిపించారు. భారత్, అమెరికా మధ్య త్వరలోనే అత్యంత కీలకమైన వాణిజ్య ఒప్పందం సమగ్ర రీతిలో కుదరనున్న దశలో ఇరుదేశాల మధ్య ప్రచ్ఛన్న వాణిజ్య యుద్ధం తరహాలో ట్రంప్ టారీఫ్ కార్డు వెలువడింది. చాలా కాలంగా ట్రంప్ పరోక్షంగానే భారత్‌కు తీవ్రస్థాయి హెచ్చరికలు వెలువరిస్తూ వస్తున్నారు. అమెరికా వస్తువులపై భారత్ అత్యధిక సుంకాలు విధిస్తోంది. పైగా తాము చెప్పినా పట్టించుకోకుండా రష్యాతో అనేక రకాలుగా క్రయ విక్రయాలకు దిగుతోంది. ఉక్రెయిన్‌తో యుద్ధం సాగిస్తూ వస్తున్న రష్యా నుంచి అత్యధిక స్థాయిలో చమురు దిగుమతి చే సుకొంటోంది. ఇప్పటివరకూ భారత్‌పై తమ సుంకాలు తక్కువగానే ఉన్నాయి. ఇప్పుడు పరిస్థితిని సమీక్షించుకుని పాతిక శా తం సుంకాల విధింపులకు దిగాల్సి వస్తోందని ఆయన తమ ట్రూ త్ సోషల్ వేదికగా తెలిపారు. ఈ పెంచిన సుంకాలతో పాటు పెనాల్టీ కూడా ఉంటుందని వెల్లడించారు. ఈ జరిమానాలు రష్యాతో భారత్ సాగిస్తోన్న వ్యాపార లావాదేవీలకు జరిమానా అని ట్రంప్ తెలిపారు. భారత్ నుంచి వచ్చే సరుకులపై అమెరికా ఏ దశలోనూ సుంకాల భారం మోపలేదు. ఇందుకు ప లు కారణాలు ఉన్నాయి. రెండు మూడు నెలలుగా భారత్ తమ వైఖరిని మార్చుకుంటుందని పలు హెచ్చరికలు చేస్తూ వచ్చామని, అయితే పద్ధతిలో మార్పు రాలేదని, ఆగస్టు 1 గడువు విధించామని, ఇక ఇప్పుడు సుంకం విధింపు తప్పితే తమకు మార్గం లేదని ట్రంప్ ప్రకటించారు. భారత్ అత్యంత క్లిష్టమైన , అవాస్తవిక , ద్రవ్యోతర వాణిజ్య అవకతకవలకు పాల్పడుతోందని దీనిని గమనించే పాతిక శాతం సుంకాలకు దిగాల్సి వస్తోందని కూడా చెప్పారు. ఇండియా భారీ టారీఫ్‌లతో పలకరించే స్నేహితదేశం అని వ్యాఖ్యానించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
31-07-2025
2

## పుట్టపాకలో నూతన రేషన్ కార్డుల పంపిణీ



టైమ్స్ అప్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యమైందని ఇంతకుముందు ఉన్న గత ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే సన్న బియ్యం వరికి 500/- బోనస్ మహిళలకు బస్సులలో ఫ్రీ ప్రయాణం ప్రతి ఇంటికి ఫ్రీ విద్యుత్తు ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు పరిశ్రమలకు వేల కోట్ల పెట్టుబడులు రైతు భరోసా రైతు రుణమాఫీ త్వరలో చేనేత రుణమాఫీ చేనేత భరోసా ఇలాంటి కార్యక్రమాలు చేయాలంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే చేస్తుందని చెప్పారుఈ కార్యక్రమంలో గంజి కృష్ణయ్య కానుగుల యాదయ్య జెల్లా మార్కండేయ దేప ప్రతాపరెడ్డి పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం సత్యనారాయణ , కార్యదర్శి పగిడిమర్రి భావన ఋషి కోశాధికారి గంజి వెంకటేశం పెంబల్ల కృష్ణ బోల్లపల్లి లక్ష్మణ్ బడుగు శంకరయ్య కేమ చిరంజీవులు బాతరాజు లక్ష్మణ్ కర్నాటి ఉమా మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఇంద్రసేనకు ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన ఇంద్రసేన భార్య వీరకుమారి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన ఇంద్రసేనకు ఆర్థిక సహాయంను ప్రజాపక్షం ఉమ్మడి ఖమ్మం జిల్లా బీరో చీఫ్ ఏనుగు వెంకటేశ్వరరావు ప్రజాపక్షం పేపర్లో పనిచేసే జిల్లా మీడియా మిత్రులందరు కలిసి వారికి 21000 వేల రూపాయలు , 50 కేజీల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లిఖర్జున్ రావు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, ప్రజాపక్ష మీడియా మిత్రులు ప్రసాద్, కృష్ణార్జున్ రావు ,శ్రావణ్, నరేష్ తదితరులు ఉన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశం పొందిన నామవరం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



2022-23 విద్యా సంవత్సరంల్లో ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన ఆరుగురు ప్రతిభా వంతులు తమ క్రమ శిక్షణ, శ్రమ, గురువుల మార్గదర్శనంతో ఇంట ర్మీడియట్ లోనూ విశిష్ట ప్రతిభను కన బరిచి రాష్ట్రంలోని ప్రఖ్యాత ఇంజనీంగ్ కళా శాలల్లో ప్రవేశం పొందిన బండి శ్రీనిధి,సంకెళ్ళ సుమంత్, పగడాల వినయ్ కుమార్,పగడాల అనురాధ, మిట్టపల్లి శిల్ప,సంకెళ్ళ దీపిక విద్యా ర్థుల తల్లి దండ్రులకు,వారిని విద్యా భ్యా సంలో ప్రోత్స హించిన ప్రతి కుటుంబ సభ్యునికీ, విద్యా ర్థులకు మార్గ నిర్దేశం చేసిన గురు వులకు గండే పల్లి శ్రీనివాస రావు వీరపనేని శ్రీనివాస రావు,ఉ పాధ్యాయ బృందం పూర్ణ చందర్ రావు, అనిత, సురేష్, ఉమా మహేశ్వర్ రావు, శ్రీలత ,నాగ మణి, వీర భద్రం, కవిత, శ్యామల,హసీనా, ప్రాథ మిక పాఠశాల ఉపాధ్యాయిని రాణి తదితరులు వారిని అభినందించారు .

## పెన్షనర్ల బకాయిలు మరియు ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఎం.పీ.పీ .ఎస్ నాగులవంచ హెడ్మాస్టర్ వలపర్ల కృష్ణ రిటైర్మెంట్కు విచ్చేసిన టీఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి మాట్లాడుతూ చాలా నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయ వృత్తికి ఇటు సంఘానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చి రిటైర్మెంట్ అవుతున్న కృష్ణ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వాన్ని రిటైర్మెంట్ ఉపాధ్యాయుల పెన్షన్ బకాయిలు, కముటేషన్ గ్రాటివిటీ, జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ ఇంకా ఇతర మెడికల్ బిల్స్ ప్రభుత్వం గత నెలలో క్యాబినెట్లో తీర్మానించిన విధంగా ప్రతినెలా 700 కోట్లు ఇస్తా అని చెప్పి 183 కోట్లు మాత్రమే రిలీజ్ చేసింది ఇంతవరకు జూన్ నెల బాకీలు మరియు ఈ నెల బాకాయిలు ప్రభుత్వం ఇవ్వకుండా తాత్సారం చేయడం ఈ విషయాలు మీద మరియు సమస్యల మీద సంఘపరంగా మరియు కలిసివచ్చే ఇతర సంఘాలఆధ్వర్యంలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో మరియు ఆగస్టు 23న రాష్ట్రంలో ధర్నాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల యొక్క బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ చింతకాని మండల బాధ్యులు తోటకూరి శ్రీనివాసరావు, జిడిఎస్వీ రమణ ,యు నాగేశ్వరావు ,సిహెచ్ కేశవులు ,కె.వి రత్నం ,లక్ష్మి, విజయ, సుజాత ,శైలజ , మరియు హనుమంతరావు పాల్గొన్నారు.

# మహిళా శ్రేయస్సుకు పెద్దపీట

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో మహిళల ప్రాతినిథ్యాన్ని ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందని, ప్రభుత్వం మహిళా సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో జిల్లా మహిళా సమాఖ్య సభ్యులను భాగస్వామ్యులను చేసి వచ్చిన నిధులలో 3 శాతం కమీషన్ ఇవ్వడం జరుగుతుందని, దాదాపు 40 లక్షల రూపాయలు వస్తాయని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా చెన్నూరు కు డ్రోన్ స్ప్రేయర్ అందించి జిల్లా వ్యాప్తంగా ప్రణాళిక బద్ధంగా అవసరం ఉన్న రైతులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మునగ సాగుపై ఆసక్తి ఉన్న మహిళలు తమ స్వంత భూమిలో పత్తితో పాటు అంతర పంటగా సాగు చేసుకోవచ్చని, తద్వారా ఎకరానికి 1 లక్ష రూపాయల వరకు అదనపు ఆదాయం సమకూరుతుందని, అందుకు అవసరమైన విత్తనాలను ఉపాధిహామీ పథకం నర్సరీలో మొక్కలుగా పెంచాలని తెలిపారు. జిల్లాలో మరో 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని, మహిళా సంఘాల ద్వారా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మొబైల్ ఫిష్ కార్యక్రమాన్ని హాజీపూర్ మండలంలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, భీమారం, బెల్లంపల్లి మండలాలకు 2 మంజూరు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్వహిం చేందుకు మందమర్రి మండలానికి మంజూరు చేయడం జరిగిందని, అనువైన స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లీటరు 2.5 రూపాయల వరకు కమీషన్ వస్తుందని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం, 10వ తరగతి, ఇంటర్ అనుత్తీర్ణులైన వారికి ఓపెన్ 10వ తరగతి, ఇంటర్లలో పరీక్షలకు హాజరయ్యేలా అవగాహన కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, రాజీవ్ యువ వికాసం పథకంలో వాహనం తీసుకొని ఆసక్తి గల మహిళలు డ్రైవింగ్ శిక్షణ పొందాలని, మంచిర్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన గల జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి బజార్ గా మార్చి, మహిళలు తయారు చేసే అన్ని రకాల ఉత్పత్తులు బ్రాండింగ్ విక్రయించాలని తెలిపారు. మహిళలు వ్యక్తిగతంగా చేసే పెద్ద వ్యాపారాలపై వచ్చే ఆదాయం నుండి కొంత శాతం జిల్లా,మండల సమాఖ్యకు అందించాలని, ఆ కమీషన్ ను ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు, సామాజిక కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, మరొక ప్లాంట్ కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రభుత్వం అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహిస్తుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## టీ.సీలు ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల నిరాకరిస్తోందని ఫిర్యాదు

- విద్యార్థుల వినతిపై తక్షణమే స్పందించిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి
- అప్పటికప్పుడు ప్రైవేట్ కళాశాలకు వెళ్లి టీ.సీలు ఇప్పించిన జిల్లా పాలనాధికారి
- శ్రీ భాషిత కాలేజీ తీరుపై నిర్వాహకులను నిలదీసిన కలెక్టర్
- టీసీ విషయంలో ఇబ్బందులు పెడితే చట్ట ప్రకారం చర్యలు
- కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ / కమ్మర్పల్లి

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ లో చేరిన విద్యార్థులకు బదిలీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల నిరాకరిస్తోందని బాధిత విద్యార్థులు చేసిన ఫిర్యాదుపై కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తక్షణమే స్పందించారు. అప్పటికప్పుడు కలెక్టర్ తానే స్వయంగా ప్రైవేట్ కాలేజీకి వెళ్లి విద్యార్థులకు టీ.సీలు ఇప్పించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండల కేంద్రంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించిన సమయంలో కలెక్టర్ వాహనాన్ని గమనించిన బాధిత విద్యార్థులు కలెక్టర్ ను కలిసి తమ ఆవేదనను తెలియజేశారు. కమ్మర్పల్లిలోని శ్రీ భాషిత ప్రైవేట్ జూనియర్ కళాశాలలో గత ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం చదివిన తాము, ఫీజు భారం భరించే స్థోమత లేక ఈ ఏడాది స్థానికంగా గల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సెకండ్ ఇయర్ లో చేరడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే టీ.సీ కోసం గడిచిన పక్షం రోజుల నుంచి ప్రైవేట్ కాలేజీ చుట్టూ తిరుగుతున్నా తమకు టీ.సీ ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. తాము అన్ని ఫీజులు చెల్లించామని, అయినా కూడా సుమారు 15 మంది విద్యార్థులకు టీసీ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో టీ.సీ అందించేందుకు ఈ రోజే (బుధవారం) చివరి గడువు అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ అప్పటికప్పుడు ప్రైవేట్ కళాశాలకు వెళ్ళి నిర్వాహకులను నిలదీశారు. విద్యార్థులకు టీ.సీలు ఇవ్వకుండా పక్షం రోజుల నుంచి ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వారికి నచ్చిన కాలేజీలో చదివే స్వేచ్ఛ ఉందని, సెకండ్ ఇయర్ కూడా ఇక్కడే చదవాలని బలవంతం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. విద్యార్థులకు ఇప్పటికిప్పుడు టీ.సీలు ఇవ్వాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ ప్రసాద్ ను, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను అక్కడికి పిలిపించుకుని విద్యార్థులకు వెంటనే టీ.సీలు ఇప్పించి, ప్రభుత్వ కాలేజీలో ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో విద్యార్థులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ చూపిన చొరవతో నిమిషాల వ్యవధిలో తమ సమస్య పరిష్కారం అయ్యిందని, ఫీజుల భారం పడకుండా, విద్యా సంవత్సరం నష్టపోకుండా తమను ఆదుకున్నారని హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. విద్యార్థుల వినతిపై కలెక్టర్ సత్వరమే స్పందించి, సమస్యను స్వయంగా దగ్గరుండి పరిష్కరించడం పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటర్ విద్యార్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్

### ప్రిన్సిపల్ ల సమావేశంలో డి ఐ ఈ ఓ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. బుధవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంటర్ విద్యా అధికారి మాట్లాడుతూ ప్రిన్సిపల్ లు విద్యార్థుల ఆధార్ గుర్తింపు, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయడానికి విద్యార్థుల బయోడేటా, ఆధార్ ఇంటర్ బోర్డు లాగిన్ లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు.అపార్ గుర్తింపు లేని విద్యార్థులను గుర్తించి వెంటనే అపార్ నెంబర్ గుర్తింపుతో పాటు యుడైస్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల పూర్తి సమాచారాన్ని ఇంటర్ బోర్డు లాగిన్ లో నిక్షిప్తం చేసే పనీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు కళాశాలలో సమయపాలన పాటించడంలో ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఇంటర్ బోర్డు సూచించిన సెంట్రలైజ్డ్ టైం టేబుల్ ప్రకారము కళాశాలలో తరగతులు నిర్వ హించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.కళాశాల ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నందున యూనిట్ టెస్టను పూర్తి చేసి విద్యార్థుల ప్రతిభను గుర్తించి, చదువులో వెనకబడిన విద్యార్థుల పై అధ్యాపకులు శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు వరకు అడ్మిషన్ లు మొత్తం 4,386 మంది విద్యార్థులు చేరారని, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులను ఇంకా కళాశాలలో చేర్పించడానికి అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ వహించి అడ్మిషన్లను పెంచాలని సూచించారు కమిటీలను త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పేరెంట్స్ మీటింగ్ లు కూడా నిర్వహించాలని ఆదేశించారు. ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను వినియోగించుకుని కళాశాలలో తరగతి గదుల మరమ్మతులు, ఫర్నిచర్ మరమ్మత్తులు, విద్యుత్ మరమ్మతులు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ హాజరయ్యారు.

## ఆయిల్ పామ్ నర్సరీ సందర్శించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / ఆర్మూర్



ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో గల ఆయిల్ పామ్ నర్సరీని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. నర్సరీలోని మొక్కలు ఆరోగ్యకరంగా పెరుగుతుండడం చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. లక్షన్నర ఎకరాల విస్తీర్ణంలో పంటల సాగుకు సరిపడా మొక్కలు నర్సరీలో అందుబాటులో ఉన్నాయని నర్సరీ నిర్వాహకులు తెలిపారు. ఆయిల్ పామ్ పంట వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేస్తూ, రైతులు ఆయిల్ పామ్ సాగు విరివిరిగా చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
31-07-2025
3

# మంచి ఉపాధ్యాయునికి సమాజంలో గుర్తింపు ఉంటుంది

## మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మంచి ఉపాధ్యాయునికి సమాజంలో గుర్తింపు ఉంటుందని అశ్వరావుపేట మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు తెలిపారు. నాగుల వంచలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు వలపర్ల కృష్ణ రిటైర్మెంట్ సందర్భంగా జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. వలపర్ల కృష్ణ పాఠశాల అభివృద్ధితో పాటు, సమాజ అభివృద్ధికి కృషి చేసినాడు అని కొని ఆడినారు . పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి చావా రవి, జిల్లా పిఆర్టియు మాజీ అధ్యక్షులు కృష్ణ మోహన్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్ , మండల విద్యాశాఖ అధికారి ఎస్ రామారావు,కొనిజర్ల విద్యా శాఖ అధికారి అబ్రహం, నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వీరపనేని శ్రీనివాసరావు, అంబటి శాంతయ్య, నాగులవంచ మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి,చింతకాని మండల యూనియన్ నాయకులు తోటకూరి శ్రీనివాసరావు, జిడిఎస్ వి రమణ ,యు .నాగేశ్వరావు, ప్రభాకర్ రెడ్డి, విజయ భాస్కర్, జలీల్ భాషా , రాంబాబు, కుంచుమర్తి పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు మునుకుంట్ల నాగరత్నం ,కంభం సరోజిని, గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య ,వంకాయలపాటి సత్యనారాయణ ,ఆలస్యం శ్రీనివాస్ రావు ,గురజాల జయ, గ్రామ కార్య దర్శి బి. చిరంజీవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుమాధవ్ ,ఏఎన్ఎంలు సుజాత ,నర్సమ్మ ,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల నాగులవంచ బృందం లక్ష్మి, సుజాత, శైలజ ,విజయ, మధ్యాహ్న భోజన వర్కర్లు, అంగన్వాడి టీచర్లు ,ఆశా కార్య కర్తలు ,చైర్మన్ ప్రియాంక మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# డివైఎస్ఓ పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా యువజన క్రీడల(ఎఫ్ఏసి)బి.పవన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పలువురు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల డివైఎస్ ఓ కార్యాలయంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, ఖేలో ఇండియా ఆర్చరీ కోచ్ మద్దుల మురళి పవన్ శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# 2003 టీచర్లకు కోర్టు తీర్పును అమలు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు కోర్టు తీర్పును అమలు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని వర్తింప జేయాలని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. వినోద్ కుమార్ అన్నారు. 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వ ర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ంలో సిపిఎస్ అమలు 01.09. 2004 కు ముందు నియామక నోటిఫికేషన్ లు విడుదలై 01.09.2004 తరువాత ప్రభుత్వం ఆలస్యం కారణంగా, నియామకం జరిగి సిపిఎస్ విధానంలో కొనసాగుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని గతంలో సైతం కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఇచ్చామన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర హైకోర్టు కూడా 3 నెలలో 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. కావున 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని వినతి పత్రం అందజేశారు. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి సంతోష్ కుమార్,గుంటి వేణుగోపాల్,రాష్ట్ర నాయకులు అంబెల్లి శంకర్,యు.విజయ్ కుమార్,మాణిక్యం,వేణు మాధవ్, జమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కోట్లాది విలువ చేసే సర్కార్ స్థలాన్ని కాపాడాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబద్ లోని వినాయక్ నగర్ న్యూ హౌసింగ్ బోర్డు కాలనిలో కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాన్ని కాపాడాలని కాలనీ నివాసదారుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షులు దాసరి లక్ష్మి నర్సయ్య,ప్రధాన కార్యదర్శి బాలసింగ్ నాయక్ చౌహన్, ఉపాధ్యక్షుడు కంచెట్టి లక్ష్మ న్, సహాయ కార్యదర్శి రేకులపల్లి కమలాకర్ రెడ్డి, కోశాధికారి ఏనుగు హన్మంత్ రావు, సలహాదారు, ఇంజనీర్ ఎస్. శివలాల్ తదితరులు బుధవారం నుడ చైర్మన్ కేశ వేణు ను కలిసి ఫిర్యాదు చేశారు. వినాయక్ నగర్ న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ ఎల్ఐసి ఇండ్లకు పక్కన 2500 గజాల విలువైన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీ వాసుల భవిష్యత్తు అవసరాల కోసం కేటాయించిన 2500 గజాల స్థలంలో కొందరు ప్రవేట్ వ్యక్తులు కార్ గ్యారేజ్ అవసరాల కోసం వాడుకుంరున్నారని సంక్షేమ సంఘం నేతలు కేశ వేణు దృష్టికి తెచ్చారు. పార్క్ కోసం వినియోగించడానికి వీలుగా చెట్లు పెంచి ప్రజలకు అందుబాటులో తెచ్చే ప్రయత్నాలను ప్రయివేటు వ్యకులు అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. ఖచ్చితమైన కొలతలు నిర్వహించి 2500 గజాల స్థలం చుట్టూ కంచె వేసి ప్రజల స్థలాన్ని ప్రైవేటు వ్యక్తుల చెర నుంచి విడిపించాలని వారు కోరారు. కాలనీ సంక్షేమ సంఘం ఫిర్యాదుపై కేశ వేణు స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన నుడ చైర్మన్ హౌసింగ్ బోర్డులో ఖాళీ స్టలంను పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



# సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సైబర్ నేరాలు,అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర చాలా ముఖ్యమైనదని, సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎడపల్లి ఎస్సై రమ అన్నారు. నిజామాబాద్ పోలీస్ శాఖ, ఎడపల్లి పోలీస్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో నిర్వహించిన సైబర్ క్రైమ్, గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎడపల్లి ఎస్సై రమ మాట్లాడుతూ... కుర్నాపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని, దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని, దీనివల్ల జీవితాలనే కోల్పోయే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే సైబర్ నేరాలు కూడా అధికమయ్యాయని, ఎవరూ తమ వ్యక్తిగత వివరాలను ఇతరులకు వెల్లడించకూడదని సూచించారు.గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, సైబర్ క్రైమ్, యాప్ రుణాల వల్ల జీవితాలు నాశనమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఈ విషయాలపై అప్రమత్తంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామయువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయదుర్గకు నివాళులు అర్పించిన రాజకీయ పార్టీల నాయకులు



అనంతరం మెడికల్ కాలేజీకి మృతదేహం అప్పగింత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అనారోగ్యంతో చనిపోయిన సిపిఎం పార్టీ నాయకులు విజయదుర్గ విజయదుర్గకు రాజకీయ పార్టీల నాయకులు ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఇందులో భాగంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్ తీగల సాగర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాద్, ఎం. వి. రమణ, ఆర్. వెంకట్ రాములు, రమేష్, జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, వెంకటేష్ శంకర్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, ఓమయ్య, ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ప్రభాకర్, సుధాకర్, న్యూ డెమోక్రసీ ఆకుల పాపయ్య, మల్లికార్జున్, బిఎల్ఎఫ్ దండి వెంకట్, సబ్బనిలత, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర రామారావు, రవీందర్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కే నరసింహులు, సంఘాల నాయకులు విగ్నేష్, రఘురాం, అనిల్, నాగరాజ్, తిరుపతి మహిళా సంఘం నాయకులు గోదావరి, సుజాత, విజయలక్ష్మి తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం నాగారంలోని వారి స్వగృహం నుంచి 5వ టౌన్ మీదుగా వర్ని చౌరస్తా, రాజరాజేంద్ర చౌరస్తా, నెహ్రూ పార్క్ మీదుగా ప్రభుత్వ మెడికల్ కాలేజీకి ప్రదర్శనగా వెళ్లి పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధన నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, సూరి, చైతన్య, కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# బాబురావు సేవలు మరువలేనివి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు సేవలు మరువలేనివని లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా సెక్రటరీ పోశెట్టి అన్నారు. ఆయన సూచించిన సేవా మార్గంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా పనిచేస్తుందని వారు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబు రావు 69వ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ పిల్లలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.సెక్రెటరీ పోశెట్టి మాట్లాడుతూ ఘట్టమనేని బాబురావు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 డి డైరెక్టర్ గా పనిచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడుచుకుంటూ ఆయన సూచించిన సేవా మార్గంలో తాము కూడా నడవడం జరుగుతుందని చెప్పారు. ఘట్టమనేని బాబురావు 69వ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు అన్న ప్రసాదం, దివ్యంగ బాలలకు దుస్తుల పంపిణీ, ఎనర్జీ డ్రింక్ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్య దర్శి డాక్టర్ సూరి సిద్దయ్య,అందుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక విక లాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.రాజేశ్వరి, డిస్ట్రిక్ట్ చైర్మన్ సూరాబత్తుని శ్రీనివాస రావు, ప్రోగ్రాం చైర్మన్ రమేష్, ప్రోగ్రాం కో చైర్మన్ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ ఎన్. సాయి లయన్స్ క్లబ్ సభ్యులు శైలజ,అంథోని మేరీ,గంగామణి,మహాలక్ష్మి,నాగలక్ష్మి,అనూష తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్పల్లి, మోర్తాడ్‌లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

## ఆయిల్ పామ్ నర్సరీ సందర్శన



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / కమ్మర్పల్లి

కమ్మర్పల్లి, మోర్తాడ్ మండల కేంద్రాలలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కమ్మర్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సహకార సంఘాల ఎరువుల గిడ్డంగులను కలెక్టర్ సందర్శించారు. ముందుగా కమ్మర్పల్లి పీ.హెచ్.సీని తనిఖీ చేసిన కలెక్టర్, వైద్యులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డు, లాబొరేటరీ, ఫార్మసీ గదులను తనిఖీ చేశారు. వ్యాక్సినేషన్, గర్భిణీ మహిళల వివరాల నమోదు, వారికి నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు, సబ్ సెంటర్ల పరిధిలో కొనసాగుతున్న ఆరోగ్య సేవలు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న ముందస్తు చర్యలు తదితర అంశాలపై పనితీరును సమీక్షించి, రికార్డులను పరిశీలించారు. ప్రతి గర్భిణీకి సంబంధించి రిజిస్ట్రేషన్ తప్పనిసరి జరగాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు గర్భం దాల్చిన ప్రతి మహిళ వివరాలు నమోదు చేయించి, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. గర్భం దాల్చిన మొదటి మూడు నెలల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోని వారిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. లింగ నిర్ధారణ కోసం ఎవరైనా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం చేసేందుకు అవకాశాలు ఉన్నందున, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే ఆశాలు, ఏఎన్ఎం లు నిశిత పరిశీలన చేయాలన్నారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ, అబార్షన్ లు వంటివి జరుగుతున్నట్లు గమనిస్తే, పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, అన్ని రకాల మందులు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే గర్భిణీలకు సాధారణ కాన్పులు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. అనంతరం కలెక్టర్ కమ్మర్పల్లి, మోర్తాడ్ మండల కేంద్రాల్లోని సహకార సంఘాల ఎరువుల గిడ్డంగులను తనిఖీ చేశారు. కమ్మర్పల్లి ఎరువుల గోడౌన్ లో స్టాక్ బోర్డుపై వివరాలు ప్రదర్శించకపోవడం గమనించిన కలెక్టర్, సొసైటీ కార్యదర్శిని నిలదీశారు. అప్పటికప్పుడు స్టాక్ వివరాలు రాయించారు. సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ రైతులకు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల రిలే దీక్షలు ప్రారంభం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆగస్టు ఒకటవ తేదీ వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజాంబాద్ ధర్నా చౌక్ లో మధ్యాహ్న భోజన కార్మికుల రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడానికి వస్తున్న పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు మధ్యాహ్నం ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని, మంచి లక్ష్యంతో ప్రభుత్వం ఆ పథకాన్ని తీసుకొచ్చిన ఆచరణలో మాత్రం ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితుల్లో ప్రభుత్వం పథకాన్ని కొనసాగించడం సరికాదన్నారు. పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వండి పెట్టే కార్మికులు కూడా అదే సామాజిక వర్గానికి చెందిన పేదవారేనని ప్రభుత్వం గ్రహించాలన్నారు. ఆరు నెలల తరబడి కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెట్టిన బిల్లులు చెల్లించకపోతే ఏ రకంగా భోజనాన్ని వండి పెడతారని ప్రశ్నించారు. ప్రభుత్వం పెట్టిన మెనూ ప్రకారం ఒక విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలంటే 25 రూపాయలు ఖర్చు అవుతుందని ప్రభుత్వం మాత్రం 11 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకోవడం ఆ డబ్బులు కూడా సరైన సమయంలో ఇవ్వకుండా ఆరు కోట్ల రూపాయలు ఒక నిజాంబాద్ జిల్లా కే బకాయి ఉందంటే ప్రభుత్వ పనితీరును అర్థం చేసుకోవచ్చన్నారు. కాబట్టి జిల్లాకు రావలసిన ఆరు కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, యూనిఫారం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా 10000 రూపాయల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రారంభమైన నిరాహార దీక్షలు నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని, ప్రభుత్వం ఇప్పటికైనా బిల్లులు చెల్లించకపోతే సమ్మెకైనా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. నిరాహార దీక్షలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు సాయమ్మ, లతా, నాగలక్ష్మి, సాయి, లత, సాయమ్మ, గంగమణి, నరేష్ దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, జిల్లా కార్యదర్శి హనుమాన్లు, నాయకులు శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (30-07-2025)12_times of varha main (13-2).qxd 7/31/2025 6:17 AM Page 4





# సైబర్ క్రైమ్ నియంత్రణపై అవగాహన నిర్వహించిన పోలీస్ కమిషనర్





**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కమాండ్ కంట్రోల్ హాల్ లో సైబర్ వారియర్స్ కు సైబర్ నేరాలు వాటి నియంత్రణ కోసం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ వారియర్స్ ని ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ సిబ్బంది ఈ రంగంలో పూర్తి అవగాహన కలిగి ఉండటం అవసరం అన్నారు. అందుకే నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు నిరోధించేందుకు ప్రతి పోలీస్ అధికారి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఫిషింగ్, వేరియంట్ ఫ్రాడ్స్, సోషల్ మీడియా మోసాలు వంటి నూతన పద్ధతులపై అప్ర మత్తంగా ఉండాలని, ప్రతి కేసును సీరియస్‌గా తీసుకుని బాధి తులకు తక్షణమే న్యాయం కల్పించాలన్నారు. అంతే కాకుండా సైబర్ సెల్‌ను బలోపేతం చేయాలని, ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై నిపుణులుగా ఏర్పడాలని, ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, 1930,నెంబర్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాల్సిన అవ సరాన్ని ప్రజలకు తెలియజేయాలని,సైబర్ నేరాలపై సమగ్ర అవగాహన తోనే సమర్థవంతమైన చర్యలు తీసుకోవచ్చున్నారు. అందుకే పోలీస్ సిబ్బంది నిరంతరం నూతనమైన జ్ఞానం నేర్చుకోవాలని కమిషనర్ అన్నారు. ఇప్పటి వరకు నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలో 1-1-2024 నుంచి 29-7-2025 వరకు మొత్తం 759 సైబర్ క్రైమ్ కేసులు నమోదు కాగా రూ.3,27,12,397-84లు ద్వారా సంబంధిత భాధితులకు డబ్బులు రిఫడ్ చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ వివరించారు. అనంతరం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే సైబర్ వారియర్స్ అందరికీ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ వారి టీ షర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వై. వెంకటేశ్వరరావు, డిఎస్పీ సైబర్ క్రైమ్ పిఎస్, మహమ్మద్ ముఖిద్ పాషా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, ఎం. ప్రవళిక సబ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, శ్రీరామ్, సురేష్, నాగభూషణం, నరేష్, ప్రవీణ్, రాఘవేంద్ర, సుమలత, శృతి, రమ్య, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోతంగల్ కుర్దు వంతెనపై అడ్డంకులు తొలగింపు!




**టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి**

టైమ్స్ ఆఫ్ వార్తలో ప్రచురితమైన కథనానికి తక్షణమే స్పందించిన అధికారులు, గాంధారి మండలం పోతంగల్ కుర్దు గ్రామ పంచాయతీ పరిధిలోని వాగుపై ఉన్న వంతెనకు అడ్డంగా పడిన భారీ వృక్షాలను తొలగించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులో వరద ఉధృతి పెరిగి, వంతెనపైకి కొట్టుకువచ్చిన ఈ వృక్షాల వల్ల ప్రజలు, విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టైమ్స్ ఆఫ్ వార్త కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన అధికారులు తక్షణమే జేసీబీలతో వృక్షాలను తొలగించి, రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధికారులు సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## శాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్ధిదారుల హర్షం..



**టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న షాదీ ముబారక్ పథకంలో భాగంగా బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు లబ్ధి దారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు ఎం. లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా, చెక్కులు అందుకున్న లబ్ధి దారులు ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ప్రభుత్వ సహాయం తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

## నేడు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రాక

**టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి**



ఎల్లారెడ్డి నియోజకవర్గంకు నేడు స్థానిక ఎమ్మెల్యే మదన్ మొహన్ రావు వస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాంధారి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల గాంధారి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హాజరు కావాలని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ గ్రామాల్లోని అత్యవసర సమస్యలపై నివేదిక సిద్ధం చేసుకుని ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో చర్చించాలని సూచించారు.గ్రామ అభివృద్ధికి ఇదొక మంచి అవకాశం అని, అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం చందూర్, మోస్రా మండల కేంద్రాలలో వచ్చే నెల ఆగస్టు 4వ తేదీన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు,రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు అనసూయ సీతక్క చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానున్న చందూర్, మోస్రా మండల సముదాయ భవనాలు, మోస్రాలో జనరల్ ఫంక్షన్ హాల్,చందూర్ గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై చందూర్,మోస్రా మండలాల సంబంధిత అధికారులు, నాయకులతో బుధవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఆయా సంబంధిత అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## పాఠశాల నుండి నాలుగు కంప్యూటర్లు మాయం.. ఇంటి దొంగనా.. బయట దొంగనా..?



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ మండలం తాడుకోల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నాలుగు కంప్యూటర్లు మయమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్టోర్ రూమ్ లో ఉన్న పది కంప్యూటర్లలో ఐదు కంప్యూటర్లను ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇవ్వగా ఒక కంప్యూటర్ ఆఫీస్ నిర్వహణ కోసం వినియోగిస్తున్నారు.మిగతా నాలుగు కంప్యూటర్లు ఈనెల 22న కనిపించకుండా పోయాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అప్ప పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ కంప్యూటర్ లు ఉన్న స్టోర్ రూమ్ తాళాలు ఆఫీస్ రూంలో ఉంటాయి, వేసిన తాళం వేసినట్లే ఉంది, నాలుగు కంప్యూటర్ లు లేవు ఇదే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కంప్యూటర్లు మాయం అవ్వడం పట్ల స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసలు దొంగతనం జరిగిందా లేదా లేక ఇంటి దొంగల పనైనా అనే కోణంలో పోలీసులు సైతం విచారణ చేస్తున్నారు.ఏది ఏమైనా విద్యార్థులకు కంప్యూటర్ జ్ఞానాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కంప్యూటర్లు దొంగతనానికి గురి కావడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు .

## నసురుల్లాబాద్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ




**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని సంగం గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు గత పది సంవత్సరాలుగా సాధ్యం కానీ కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నరలోపే అర్హులైన పేదలకు రేషన్ కార్డుల పంపిణీ, మార్పులు ,చేర్పులను, చేపట్టింది. దానికనుగుణంగా బుధవారం నాడు గ్రామంలో అర్హులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్, రేషన్ డీలర్ ఉమ్లా, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మోహన్ ,మాజీ ఉప సర్పంచ్ సాయి గౌడ్,మోహన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## బీర్కూర్ తహసీల్దార్‌ను సన్మానించిన బిజెపి నాయకులు...



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం బీర్కుర్ మండల నీకి కొత్తగా నియమితులైన తాసిల్దార్ భుజంగరావు నీ బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బీర్కూరు మండలం బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో బీర్కూర్ బీజేపీ మండల అధ్యక్షుడు నాగేళ్ళ సాయికిరణ్, మండల ప్రధాన కార్యదర్శులు యోగేశ్వర్, బొంతల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బసవ రాజ్ ,రాము, బిజెపి సీనియర్ నాయకులు పోచుగోండ ,పండరి సాయిబాబా, ప్రవీణ్ , సహదేవ్, తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బారాస కార్యకర్త శివరాం కుటుంబాన్ని పరామర్శించిన షేక్ జుబేర్...



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం బొప్పస్ పల్లి గ్రామం బారాస పార్టీ కార్యకర్త డి. శివరాం గుండెపోటు గురై గత 20 రోజుల క్రితం మరణించడం జరిగింది. ఆ విషయాన్ని తెలుసుకున్న బారాస పార్టీ బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ బుధవారం నాడు ఆ కుటుంబానికి పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. భవిష్యత్తులో మీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెకుర్లా సాయిలు, గంపల శంకర్, లక్ష్మణ్, అల్లం రాములు, మోసి ను, డి .సాయిలు, బద్రి, దొంతి భాస్కర్, రాజు ,పార్టీ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## నూతి సత్యనారాయణ గౌడ్‌ని కలిసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సమర శంఖారావంలో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతి సత్య నారాయణ గౌడ్ ని పెద్దబీరవల్లి గ్రామ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిట్టల నాగేశ్వరరావు,ఉసికల రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శిగా పదవి వరించడం పట్ల సత్యనారాయణ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన విద్యార్థి సంఘల నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం నసుర్లలాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వసతులను బుధవారం నాడు పరిశీలించిన విద్యార్థి సంఘం నాయకులు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంగం పిడిఎస్యు( ఎస్) అధ్యక్షులు ఎన్.బాల్ రాజ్, తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్(టిఎస్‌పి)జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంతలు మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని ప్రతిరోజు అందించాలని వివరించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించేటట్లుగా స్థానిక వైద్య సిబ్బంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వర్షాకాలం అందుకని సీజనల్ వ్యాధులు రాకుండా విద్యార్థులకు ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేస్తూ పాఠశాల వెలుపల బయట ప్రిమిసెస్ లో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అక్కడ ఉన్నటువంటి వైద్య సిబ్బంది విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని తెలియజేశారు.అలాగే గిరిజన పాఠశాలలో విద్య ప్రమాణాన్ని పెంచాలని ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని విద్యార్థులకు చదువుతోపాటు మానసిక క్రీడలను ప్రోత్స హించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పి డి ఎస్ యు (ఎస్) నాయకులు ఎన్. సాయి బాబా, ఆర్. ప్రశాంత్, టిఎస్పి నాయకులు జి. ఆదర్శ్ కుమార్ గురుకుల పాఠశాల విద్యా ర్థులు, ప్రిన్సిపాల్ మాధవరావు,వసతి గృహాధికారిని రాధాతో పాటు పాల్గొన్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 31-07-2025


## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఏ భాస్కర్ తో కలిసి పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్టిసి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి, వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ ఏర్పాటు చేసే వారు సంబంధిత మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ జాతీయ రహదారుల శాఖ అనుమతి పొంది రహదారులు, పైడ్లైన్లు దెబ్బతినకుండా పనులు చేయాలని తెలిపారు. రహదారులపై పశువుల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశువులను చెన్నూరు లోని గోశాలకు తరలించాలని, మంచిర్యాలలో గోశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించడంపై కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ 2వ సారి పట్టుబడితే లైసెన్స్ రద్దు చేయాలని, ఈ సంవత్సరం జిల్లాలో 47 లైసెన్స్ లను రద్దు చేయడం జరిగిందన్నారు. భవనాలలో సెల్లార్ ను పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించాలని, అద్దెకు ఇవ్వకూడదని తెలిపారు. జాతీయ రహదారి 63కి ఇరువైపులా షోల్డర్లు, వంతెనలు, కల్వర్టులకు పెయింటింగ్, క్రాస్- డ్రైనేజ్ వ్యవస్థ, నాలుగు వరుసల కాన్ఫిగరేషన్ నవీకరణ అంశాలపై పర్యవేక్షించాలని తెలిపారు. మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు-టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డుల ఏర్పాటు, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహన చోదకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసు కోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు. జిల్లాలోని జన్నారం, శ్రీరాంపూర్ ఆర్టిసి బస్టాండ్ల లో బస్సులు రోడ్డుపై నిలుపడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బస్టాండ్ లోపలికి వెళ్ళి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఏసిపి లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, రోడ్లు-భవనాలు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పోలీసు శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అసత్య సమాచారంతో పోలీసులు అక్రమ అరెస్టులు, బెదిరింపులు సరైనది కాదు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అసత్య సమాచారంతో పోలీసులు అక్రమ అరెస్టులు, బెదిరింపులు సరైనది కాదని ఎబివిపి ఇందూరు విభాగ్ కన్వీనర్ శశి అన్నారు. సందర్భంగా ఏబీవీపీ నిజామాబాద్ కార్యాలయానికి ఉదయం 20 నుంచి 30 మంది పోలీసులు కార్యాలయానికి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రోగ్రాం చేస్తున్నారు కదా.మిమ్మల్ని అందరిని అరెస్ట్ వచ్చామని మాట్లాడారన్నారు. కానీ ఏ ప్రోగ్రాం కూడా నిజామాబాద్ లో లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ మెంబర్షిప్ డ్రైవ్ నడుస్తుందని, మెంబర్షిప్ కోసం వెళ్తుంటే మమ్మల్ని వెళ్ళనివ్వకుండా దాదాపుగా 9 గంటల నుంచి 12 గంటల వరకు ఆఫీసులోనే అక్రమ అరెస్టు చేసి మెంబర్షిప్ కోసం వెళ్తా అంటే కూడా వెళ్ళని వ్వకుండా భయభ్రాంతులను చేయాలని ప్రయత్నం చేశారు. తప్పుడు సమాచారంతో విద్యార్థి నాయకులను, విద్యార్థి సంఘాలను తొక్కి పెట్టాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మీ తాటాకు చప్పుళ్ళకి, ఉడుత బెదిరింపులకు భయపడే ఆర్గనైజేషన్ ఎబివిపి కాదని, ఏబీవీపీ అంటే విద్యార్థుల గుండెచప్పుడు అని గుర్తు చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ దాదాపుగా 8300 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయకపోవడం వలన పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు, దారిద్యరేఖకు విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంటుంది,ఈ ప్రభుత్వం మెడలు వంచైనా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల అయ్యే వరకు కార్యక్రమాలు ఉద్యమాలు చేయడానికి శ్రీకారం చుట్టపోతున్నాం అన్నారు. ఆగస్టు ఫస్ట్ వీక్ లో దాదాపు 10000 మంది విద్యార్థులతో నిజామాబాద్ జిల్లా మొత్తాన్ని సంభ వింప చేయడానికి సిద్ధమవుతున్నాం అన్నారు. స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల అయ్యే వరకు మా ఉద్యమాన్ని ఆపేదే లేదని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు.

## బాన్సువాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామ మందిరంలో అన్నప్రసాద వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



లయన్స్ క్లబ్ ఆఫ్ బాన్సువాడ వారి ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు 69వ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని బాన్సువాడ శ్రీరామ కాలనీలోని రామ మందిరంలో 200ల మందికి బుధవారం అన్న ప్రసాద వితరణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బెజగం వెంకటరమణ టీచర్ మాట్లాడుతు అన్నం వితరణ పుణ్యకార్యమని,ధనికులకైనా,పేదవాళ్ళకైనా ఆకలి ఒకటేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులతో పాటు కార్యదర్శి ఎం.ఏ. ఖలీద్ ,కోశాధికారి విశ్వేశ్వర్,లయన్స్ పెద్దలు అడ్వకేట్ లక్ష్మారెడ్డి, డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి,కాచం శ్రీనివాస్ ,సిద్ధిప్రకాశ్ ,నక్కప్రవీన్ ,రామ మందిరం అధ్యక్షులు మురళి పంతులు,పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేస్తున్న అధికారులకు ఘనంగా వీడ్కోలు

### టీజీఓ సంఘం ఆధ్వర్యంలో సన్మాన మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లాలో వివిధ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు అధికారులు ఈ నెల 31న పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా బుధవారం వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్మాన మహోత్సవం నిర్వహించారు. కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, పదవీ విరమణ చేస్తున్న జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జగన్నాథ చారీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థకు చెందిన ఏ.పీ.ఓలు లక్ష్మారెడ్డి, పీ.వీ.రమణల ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. వారు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., జిల్లాలో ఒకేసారి ఐదుగురు అధికారులు పదవీ విరమణ చేస్తుండడం జిల్లా యంత్రాంగానికి ఎంతో లోటు అని అన్నారు. ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని, ముప్పై సంవత్సరాలకు పైగా వివిధ హోదాలలో ఎలాంటి రిమార్క్స్ లేకుండా సేవలు అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. అనేక సందర్భాల్లో కుటుంబ సభ్యులతో సమయం గడిపే అవకాశం లేకుండా ఉద్యోగులు విధి నిర్వహణలో నిమగ్నం కావాల్సి వస్తుందని అన్నారు. పదవీ విరమణ చేస్తున్న అధికారులు వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విరమణ పొందిన అధికారులు తమకు నచ్చిన వ్యాపకాన్ని ఎంచుకుని మానసిక ప్రశాంతతతో, కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరమైన జీవనం వెళ్లదీయాలని సూచించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ మాట్లాడుతూ.., రిటైర్ అవుతున్న ఐదుగురు అధికారులు కూడా ఎంతో సమర్ధవంతంగా సేవలు అందించారని ప్రశంసించారు. వారితో కలిసి పని చేసిన సందర్భాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కాగా, తమ ఉద్యోగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి పదవీ విరమణ చేస్తున్న అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, కార్యదర్శి సంగం అమృత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఆయా శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోచమ్మ,నాగదేవతల ఆలయాలకు భూమిపూజ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో ఇటీవల పోచమ్మ, నాగుల పుట్టలను ధ్వంసం చేసిన ఘటన గ్రామస్తులను తీవ్ర భయాందోళనలకు గురిచేసిన నేపథ్యంలో,వాటికి ప్రాయశ్చిత్తంగా బుధవారం గ్రామ పెద్దలు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ధ్వంసమైన గుడి వద్దనే పోచమ్మ, నాగదేవతల ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. నిధుల కోసమే ఈ ధ్వంసం జరిగిందని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. గ్రామస్తుల భయాందోళనలను తొలగించి, దేవతలకు జరిగిన అపచారాన్ని ప్రక్షాళన చేసే లక్ష్యంతో పోచారం గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దలు, పోలీస్ శాఖ సంయుక్తంగా ఈకార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ భూమిపూజకు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, జన్కంపేట్ గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు. పోచారం గ్రామంతో పాటు జానకంపేట గ్రామం నుండి పెద్దలు, యువకులు, అలాగే పోచారం-జానకంపేట గ్రామాల మధ్య శివారు ప్రాంతాల రైతులు అధిక సంఖ్యలో ఈ భూమిపూజ కార్యక్రమానికి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ నిర్మాణం ద్వారా గ్రామంలో శాంతిని పునరుద్ధరించి, గ్రామస్తుల నమ్మకాలను గౌరవించాలనే ఆకాంక్ష వ్యక్తమవుతోందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

### రెండో విడతలో కోర్సులను ఎందుకు పెట్టలేదో

### యూనివర్సిటీ అధికారులు బహిర్గతం చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ కోర్సులు రెండో విడతలో ఎందుకు పెట్టలేదో బహిర్గతం చేయలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కంటేశ్వర్ పాలిటెక్నిక్ విద్యార్థులతో ర్యాలీ మరియు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండో విడత కౌన్సిలింగ్ లో యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు అనుమతి వచ్చిందని ప్రకటించిన తెలంగాణ యూనివర్సిటీ వీసీ వెబ్ ఆప్షన్స్ లో ఎందుకు పెట్టలేదో బహిర్గతం చేయలనీ డిమాండ్ చేశారు. సీఎం జిల్లాకు మూడు ఇంజినీరింగ్ కాలేజీలకు అనుమతులు లభించిన, పీసీసీ ఉన్న నిజామాబాద్ జిల్లాకు ఎందుకు అనుమతులు రావడంలేదని ప్రశ్నించారు. జిల్లా ప్రజా ప్రతినిధులు సీరియస్ గా దృష్టి ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాలలకు వత్తాసు పలుకుతున్నారా అని ప్రశ్నించారు. వెంటనే మూడో విడత కౌన్సిలింగ్లో తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సుల వెంటనే పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిజామాబాద్ జిల్లాలో పార్టీలకు అతీతంగా అన్ని పక్షాలను కలుపుకుని ఇంజనీరింగ్ కళాశాల సాధన సమితి ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు దేవిక, మనోజ్, నగర నాయకులు దుర్గాప్రసాద్, శ్రీజ, సాయి తదితదిరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

### అధ్యక్ష కార్యదర్శులుగా విఠల్, మాణిక్యం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / కామారెడ్డి

కామారెడ్డి జిల్లా ఆర్.ఎం.పి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లిలో గల శ్రీనివాస కళ్యాణ మండపం లో జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమస్యలను సాధించేందుకు సభ్యులంతా ఏకమై ఐక్యతతో సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని తీర్మానించారు. ఈ నేపథ్యంలో అందరి అంగీకారం మేరకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ నిజ్జన విఠల్, ప్రధాన కార్యదర్శిగా డి. మాణిక్యం, కోశాధికారిగా రవీందర్ నేత తుమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంతాజిగారి గోపాలరావు, గౌరవ అధ్యక్షునిగా పోలీస్ రాజేశ్వరరావు తోపాటు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంఘం నాయకుడు రాజేశ్వర్ రావు నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నేతి రాజేశ్వరరావు, రాష్ట్ర ప్రధానకార్య బొల్లేపల్లి శ్రీనివాసరాజు, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఈ. ఉదయ, గీత, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి ధనరాజ్, వివిధ ప్రాంతాల సభ్యులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు, గంజాయి, మద్యంకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో బుదవారం ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ మత్తు పదార్థాల వినియోగంపై,సైబర్ క్రైం గ్రామస్తులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమ మాట్లాడుతూ. కల్తీకల్లు, గంజాయి,మద్యం సిగరేట్ వంటి దురవాట్లకు ప్రతీ ఒక్కరూ దూరంగా వుండాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మద్యపాన వ్యసనం వలన జరిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో పేకాట గురించి సమాచారం అందిస్తే వాటి నిరోదానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో గంజాయి వాడకం గురించి కూడా పోలీసులకు సమాచారం అందించాలని ఆమె కోరారు. సైబర్ క్రైం పట్ల ప్రతీ ఒక్కరూ వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
31-07-2025
6

# ప్రజాపాలనలో పేదలకు కొత్త రేషన్ కార్డులు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచందర్ నాయక్
- రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది
- పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- రావుల రాంరెడ్డి,డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నాడు బుధవారం మండలంలోని గుండం రాజు పల్లి, పగిడిపల్లి గ్రామాలలో ఎమ్మార్వో సంపత్, ఎంపీడీవో కిన్నెర యాకయ్య నూతన రేషన్ కార్డుల పంపిణీ . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, హాజరయ్యా. సందర్భంగా ఈ సమావేశాన్ని ఉద్దేశించి కమలాకర్ మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని ప్రతినెల ప్రతి ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది. గత ప్రభుత్వ హాయంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తాము దారిద్ర రేఖకు దిగువనున్న వారందరికీ రేషన్ కార్డులను ఇవ్వాలని నిర్ణయించడమే గాక రేషన్ కార్డుల పంపిణీ జరిగింది చిన్న గూడూరు మండలంలో 780 కార్డులు నూతనంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ ప్రత్యేక చొరవతో ఇచ్చామని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక మన నియోజకవర్గ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ ఏ బియ్యంతో అయితే తింటున్నారో అదే విధంగా ప్రతి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని దృఢ



సంకల్పనతో గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మూల మురళీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు, పట్ల రవి కిరణ్, వాసం సుధాకర్, గ్రామ అధ్యక్షులు ముల రంజిత్ రెడ్డి, కొండ యాకన్న, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు భూక్య వెంకన్న, నాయకులు కందుకూరి శ్రీధర్, యూత్ మండల అధ్యక్షులు దాసరి రాజు, యూత్ ఉపాధ్యక్షుడు గందసిరి ఉపేందర్, మాజీ సర్పంచ్ గంగన్న, మండల మహిళా నాయకురాలు మహంకాళి సైదమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముల రాంరెడ్డి, కుర్ర నాగేష్, జక్కుల యాకన్న, నాయకులు పట్ల కుమార్, చిల్ల యాలాద్రి, బర్తపురం యాకన్న, మాజీ సర్పంచ్ రాములు, వెంకటియ్య, దండి మల్లేష్, లెలిన్, యూత్ ఉపాధ్యక్షుడు జక్కుల మురళి, నాయకులు రెడ్డి, పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి యాజమాన్యం అంగీకారం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని మార్కెట్ నుండి భగత్ సింగ్ నగర్, శ్రీపతి నగర్, దీపక్ నగర్, రెండవ జోన్ లకు వెళ్లే రహదారి ప్రజా సంక్షేమ దృష్ట్యా నిర్మించాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిఎం స్థాయి స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి యాజమాన్యాన్ని చేసిన ప్రతిపాదన మేరకు సీసీ రోడ్డు వేయడానికి యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ లు తెలిపారు. రోడ్డు నిర్మించాలని ప్రజలు చేసిన ఆందోళన మేరకు బుధవారం సింగరేణి సివిల్ అధికారులతో ప్రజల సమక్షంలో యూనియన్ నాయకులు రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎలాంటి ఆటంకాలు జరగకుండా రోడ్డు వేయడానికి సహకరించాలని కోరారు. రోడ్డు 15 ఫీట్ల వెడల్పుతో వేయడానికి టెండర్ ద్వారా అప్రూవ్ తీసుకొని వేసేందుకు సివిల్ అధికారులు అంగీకారించారని తెలిపారు. ఈసందర్భంగా రోడ్డు వేయడానికి కృషి చేసిన ఏరియా జిఎం జి దేవేందర్, ఏరియా సివిల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్,సింగరేణి సివిల్ అధికారి రాకేష్, సివిల్ విభాగం పిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కే ఓదెలు, సిపిఐ పార్టీ నాయకులు రాయబారపు వెంకన్న, ఎండి రసూల్, బియ్యాల పద్మ, సాధనవీణ ప్రభాకర్, ఏరియా వాసులు సోమయ్య, శేఖర్, సుంకరి లక్ష్మణ్, ఓడ్నాల శంకర్, ముద్రగోల కొమురయ్య, ఓ రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పిటిసి లుగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బిజెపి శ్రేణులు పనిచేయాలని భీమారం మండల ప్రబారి కాసెట్టి నాగేశ్వరరావు,మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్ లు పిలుపునిచ్చారు బుధవారం భీమారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్ అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలకు పార్టీ మండల ప్రబారి కాశెట్టి నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరై, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో భీమారం మండల నాయకులు జాడి తిరుపతి,మండలం ఎన్నికల కన్వీనర్ మాడెం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజేష్ యాదవ్,ఉపాధ్యక్షులు సెగ్గెం మల్లేష్,కొమ్ము దుషాంత్,దుర్గం కత్తెరసాల, కార్యదర్శి తాటి సమ్మగౌడ్,దుర్గం జనార్ధన్, ఆవిడపు సురేష్, మంతెన సుధాకర్, మేడి



విజయ, కామెర జనార్దన్, కొమ్ము కుమార్ యాదవ్, వేల్పుల సతీష్ లు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ మీద నుండి పడి మహిళ మృతి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నెన్నెల మండలం పెద్ద లంబడి తండా, మన్నెగూడెం గ్రామానికి చెందిన ధారావత్ తులసీ (32) బుధవారం ట్రాక్టర్ మీద నుండి పడి మృతి చెందింది.నెన్నెల ఎస్ఐ కే ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం,తులసి మండల కేంద్రమైన నెన్నెలలో కల బ్యాంకుకు పని నిమిత్తం వెళ్తుండగా కర్జీ నుండి బెల్లంపల్లి వైపు వెళ్తున్న ఇసుక ఐచర్ ట్రాక్టర్ (టిఎస్ 20టి 6029) ట్రాలీ నెంబర్ (టీజీ 19టి 1598) ఇంజన్, ట్రాలీ మధ్యలో ఉన్న రాడ్ మీద నిలబడి నెన్నెలకు వెళ్తుండగా నెన్నెల గ్రామ శివారులో గల మూల మలుపు వద్ద ట్రాక్టర్ వేగంగా వెళ్లడంతో తులసి అదుపుతప్పి కింద పడగ,ట్రాక్టర్ ట్రాలీ ఆమెపై తల మీది నుండి వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.ఈ మేరకు మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

వర్షాకాలం భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలలో పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని మండల ఎంపీడీవో ఏన్ రాజేశ్వర్ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి, సిబ్బందికి పలు సలహాలు సూచనలు అంద జేశారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మార దర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులు కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం సారంగపల్లి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్య క్రమాన్ని పర్యవేక్షించారు. ముందుగా మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్(ఏటిసి) వాల్ పోస్టర్లను పట్టణంలోని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జి దేవా నంద్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏటిసి లో కోర్సు లను సద్వినియోగం చేసుకొని,యువత ఉపాధి మార్గంలో పయనించాలని సూచించారు.ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ఐటిఐ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## మానవ అక్రమ రవాణా మానవత్వంపై క్రూరమైన దాడి

### టీబిఎస్ఎస్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మానవ అక్రమ రవాణా మానవత్వంపై జరిగే క్రూరమైన దాడి అని టిబిఎస్ఎస్ అధ్యక్షుడు,అడ్వకేట్ రాజలింగు మోతె తెలిపారు.బుధవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని రామకృష్ణ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఆర్థిక ప్రయోజనాల కోసం మనుషులను అంగడి సరుకుగా మార్చి క్రయ విక్రయాలు జరపడం అత్యంత దుర్మార్గమని తెలిపారు.



ఇది వెట్టి చాకిరి, లైంగిక దోపిడి, బానిసత్వం రూపాల్లో ఉ ంటుందని,ఇది మానవత్వం పై జరిగే క్రూరమైన దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు లేకపోవడం, పేదరికం, అవినీతి, ప్రాంతాల మధ్య ఆర్థిక అసమతౌల్యాలు లాంటివి అక్రమ రవాణాకు ప్రధాన కారణాలుగా ఉ ంటాయన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజలు దీని బారిన పడే అవకాశం అధికంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మానవ అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించడంతో పాటు, నివారించడానికి వ్యక్తులు,ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కాంపల్లి హరిచరణ్, రాష్ట్ర నాయ కుడు అంబాల సమ్మయ్య లు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను ఆయన మండల పరిషత్ అభివృద్ధి అధికారి సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో స్థానిక ప్రజలకు మరింత వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అధికారులు నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను భీమారం ఎస్ఐ శ్వేత తో కలిసి సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు మంజూరైన స్పోర్ట్స్ కిట్లను అందించి క్రీడారంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. తదనంతరం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్ దుకాణాన్ని సందర్శించి, స్టాకు నిల్వలు, ధరల పట్టిక, రశీదు పుస్తకాలను పరిశీలించారు. రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రశీదు జారీ చేయాలని, దుకాణం ఎదుట ధరల పట్టిక, స్టాకు నిల్వల వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామాన్ని సందర్శించి, గ్రామంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా అంశాలను పరిశీలించారు.హెూహెూవర్షాకాలం అయినందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడంతో పాటు ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి భుక్య ఛత్రు, భీమారం తహశీల్దార్ సదానందం తో కలిసి మండలంలోని దాంపూర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, పరిసరాలు, ఆహార నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని గుర్తించేందుకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

### టిడిపి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ మణి రామ్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీలో ప్రజలకు తాగుటకు స్వచ్ఛమైన నీటిని అందించి, సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు బారిన పడకుండా బస్తీల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ మణి రామ్ సింగ్ బుధవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ రమేష్ కు టిడిపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు అపరిశుభ్రమైన మురికి, నాచు, ఎర్ర రంగులో వచ్చిన నీటిని ఫిల్టర్ చేయకుండా, బ్లీచింగ్ పౌడర్ లేకుండా సరఫరా చేయడంతో పట్టణ ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని ఆరోపించారు. పట్టణంలో ప్రతి బస్తీలో కుక్కలు, కోతుల బెడద అధికంగా ఉందని, అవి ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయని, అదేవిధంగా పట్టణంలో దోమల బెడద అధికంగా ఉందని, సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాకాలం భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజల అనారోగ్యం పాలు కాకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. అదేవిధంగా కాలనీలో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయించాలని సూచించారు. అదేవిధంగా కోతులు, కుక్కలు బెడదల నుండి ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు, పిచ్చి మొక్కల నివారణ, పారిశుద్ధ్య నిర్వహణ సరిగ్గా చూసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సైతం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గోదావరి నది నుండి బెల్లంపల్లి కి స్వచ్ఛమైన పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లు మల్లయ్య, ఆర్ గంగాధర్ గౌడ్, గైన తిరుపతి, మేకల రాజయ్య, కన్నూరి శ్రీనివాస్, ఎండి సుభాన్, మోసాడి గోపాల్, పులిపాక రాములు, బి సత్యనారాయణ, ఎండి అస్గర్ భాష లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
31-07-2025



# సింగరేణి స్థలంలో ఉన్న ఇండ్లకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

**సిపిఐ ఆధ్వర్యంలో నస్పూర్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నస్పూర్ మండల పరిధిలో సింగరేణి స్థలాల్లో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న స్థలాలకు జిఓ నెంబర్ 76 ప్రకారం శ్రీరాంపూర్ లో గల హిమ్మత్ నగర్, భగత్ సింగ్ నగర్, సుందరయ్య నగర్, కృష్ణ కాలనీ, గుడిసెల వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిపిఐ నస్పూర్ మండల సమితి ఆధ్వర్యంలో నస్పూర్ మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం మండల తహశీల్దార్ సంతోష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నస్పూర్ మండల పరిధిలో సింగరేణి స్థలంలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారికి గత ప్రభుత్వం జీవో నెంబర్ 76 తో ఇల్లు పట్టాలు అందజేసిందని, ఇంకా పట్టాలు అందరి వారు చాలామంది ఉన్నారని, వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి స్థలాలను రెవెన్యూ కు అప్పగించి, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలు అమలు చేయాలన్నారు. గృహ జ్యోతి పథకం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఆన్లైన్లో సరిగ్గా నమోదు చేయక, చాలామంది పథకానికి దూరంగా ఉన్నారని, ఇది పూర్తిగా ప్రభుత్వ అధికారుల వైఫల్యమని, వెంటనే గృహ జ్యోతి పథకాన్ని అందరినీ అర్హులని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి లింగం రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూజారి రామన్న, కొట్టే కిషన్ రావు, కొత్తపల్లి మహేష్, ఏలవేన సారంగపాణి, మండల నాయకులు తంగలపల్లి సురేష్, మొగురం రాకేష్, కోడి వెంకటేశం, రంగు రమేష్, అంజయ్య లు పాల్గొన్నారు.

# గండివేట్ గ్రామంలో హైమాక్స్ సెంట్రల్ లైటింగ్స్ ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని గండిపేట్ గ్రామంలో బుధవారం రోజు హైమాక్స్ సెంట్రల్ లైటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో రెండు లక్షల రూపాయలతో సెంట్రల్ లైటింగ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, శ్రీనివాస్ ప్రకాష్, కాశీరాం, యాసిక్, సాయిలు, సాగర్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక చేరికలు లక్ష్యంగా స్యాచురేషన్ క్యాంప్

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ అపర్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఆర్థిక చేరికలు లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో స్యాచురేషన్ క్యాంపులను సెప్టెంబర్ 30 వరకు నిర్వహించడం జరుగుతుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ అపర్ణారెడ్డి తెలిపారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట గ్రామంలోని రైతు వేదికలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బ్యాంకుల మేనేజర్లతో కలిసి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ మేనేజర్ అపర్ణారెడ్డి మాట్లాడుతూ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డిఎఫ్ఎస్) ఆదేశాల ప్రకారం ఆర్థిక చేరికలు లక్ష్యంగా స్యాచురేషన్ క్యాంపులను దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా గ్రామస్తులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి ఒక్కరు బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని, అర్హులైన వారు భీమా పథకాలలో చేరాలని, ఉపాధిహామీ పథకం కార్మికులకు ప్రధానమంత్రి ఎస్బివై భీమా చేయాలన్నారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ద్వారా ప్రతి ఒక్కరికి జీరో బ్యాలెన్స్ ఖాతా తెరవడానికి అవకాశం కల్పించడం జరిగిందని, ఈ ఖాతాలతో ఏటిఎం ల ద్వారా 2 లక్షల ప్రమాధ భీమా రక్షణ కల్పించడం జరుగుతుందని, పిఎంఎస్బివై లో 20 రూపాయల వార్షిక ప్రీమియంతో ప్రమాద మరణానికి 2 లక్షల భీమా, పిఎంజెజెబివై లో 436 రూపాయల వార్షిక ప్రీమియంతో సహజ మరణానికి 2 లక్షల భీమా, ఏపివై నెలవారి పెన్షన్ పథకంలో నెలకు 1 వేయి రూపాయల నుండి 5 వేల రూపాయల వరకు పెన్షన్ (వయస్సు ఆధారంగా ప్రీమియం) పొందవచ్చునని సూచించారు. ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం ప్రతి 2, 8, 10 సంవత్సరాలకు కెవైసి అప్డేట్ చేసుకోవాలని, బిసి పాయింట్లు, బ్యాంక్ శాఖలు, ఏటిఎం, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఆర్మ్-కెవైసి చేసుకోవచ్చునని తెలిపారు. డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ భద్రత అవసరమని, బ్యాంకింగ్, వ్యక్తిగత సమాచార రక్షణ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ సంబంధిత ఓటిపి, పాస్వర్డ్, ఏటిఎం పిన్ ఎవరితో పంచుకోవద్దన్నారు. రైతులకు, వ్యాపారులకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు అవసరమైన రుణ సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 50 లక్షల రూపాయల రుణం చెక్కును అందజేశారు. హాజీపూర్ కు చెందిన బ్యాంక్ ఖాతాదారు కంకుల లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందగా పిఎంజెజెబివై భీమా పథకంలో సభ్యుడు కావడంతో 2 లక్షల రూపాయల భీమా మొత్తాన్ని నామినీ కంకుల పోచయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ, ఏపిఎం రాజన్న, బ్యాంక్ అధికారులు అభిమన్యు, సతీష్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థిని మృతిపై కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల ఆందోళన



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మిమ్స్ జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న కొత్తపల్లి సహస్ర మంగళవారం అనుమానాస్పదంగా మృతి చెందగా, కాలేజీ యాజమాన్యం వల్లే సహస్ర చనిపోయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీంతో విద్యార్థి సంఘాల నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మిమ్స్ కాలేజీ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అనాథ ఆశ్రమంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవ వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

లయన్ బాబురావు జన్మదిన సందర్భంగా కోటగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని బుధవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, కోశాధికారి హనుమంతరావు, సెక్రటరీ శివ, శ్రీనివాస్ ,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నించడం తప్పా..

- కార్పొరేటర్ పై విమర్శలు చేయడం సరికాదు..
- మాజి కార్పొరేటర్ మాధవరం రంగారావు



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ప్రజా సమస్యలపై ప్రశ్నించడం తప్పా -కార్పొరేటర్ పై విమర్శలు చేయడం సరికాదు మాజి కార్పొరేటర్ మాధవరం రంగారావు, వివేకానంద నగర్ కాలనీ అనుపమ హాస్పిటల్ వెనుక భాగం రోడ్ పోయిన వర్షాకాలం లోనే రోడ్ పైన వాటర్ నిలవడంతో కార్లు , బైకులు పాడైనవీ అని జోనల్ కమిషనర్ కి తెలుపగా స్వయముగా వచ్చి చూసి పది నెలల క్రితం మంజూరు చేయడం జరిగినదని , కార్పొరేటర్ అధికారులను పనులు ప్రారంభం కాలేదని అడిగినపుడు శంకుస్థాపనకి ఎమ్మెల్యే ఇష్టపడటం లేరని చెప్పినందున స్థానికులను కూడా పంపివేయడం జరిగింది. అధికారులకు చెప్పకుండా వాయిదాలు వేసుకుంటూ వెళ్లడం జరిగింది .ఏమ్మెల్యే వర్షాలు వచ్చినపుడు నియోజకవర్గం మొత్తం తిరిగే ఓపిక ఉంటది, కానీ ఇంటి పక్కన చూడక పోవడానికి గల కారణం ఏమిటని, ప్రజల కోసం అడిగిన ప్రశ్నను ద్వేషంగా చిత్రీకరించడం అనుచితమని, గతంలో కార్పొరేటర్‌ను ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రిలీఫ్ ఫండ్,కల్యాణలక్ష్మి చెక్కులు,బోనాల పండుగ చెక్స్ పంపిణీ కార్యక్రమంలో లో పక్కన పెట్టినవారు, శంకుస్థాపనలకు సమయం ఇచ్చి కార్పొరేటర్ యూఎస్ఏ వెళ్లుతున్నారని తెలుసుకొని కాన్సెల్ చేసి యూఎస్ఏ వెళ్ళినాక శంకుస్థాపనలు చేసుకొని ,స్పోర్ట్స్ సామగ్రి జిహెచ్ఎంసీ అధికారులు 150 కార్పొరేటర్ ల దగ్గర నుండి లెటర్ తీసుకొని మంజూరు చేసిన సామగ్రిని ఏమ్మెల్యే తీసుకొని 25 రోజులు ఇంట్లో పెట్టుకుని కార్పొరేటర్ వచ్చే రెండు రోజుల ముందు పంచడం ఎంతవరకు సబబు అని ఇప్పుడు ఎమ్మెల్యేను కలవమంటే ఎలా అని అన్నారు. డివిజన్ లో పది నెలల నుండి మంజూరైన పనులలో అన్ని కంప్లీట్ అయిపోయినాయని ఈ ఒక్క రోడ్ పనులు మాత్రం మిగిలి పోయాయని ఇప్పటికైనా ఏమ్మెల్యే స్పందించి త్వరగా రోడ్ పనులు చేయించాలని కోరారు ఏమ్మెల్యే పార్టీ మారీన తరువాత కూడా శంకుస్థాపనలకు 30 నిమిషాలు 1 గంట వేచి ఉండడం జరిగిందని, రాజకీయంగా లబ్ధి కోసమే అయితే అసత్య ఆరోపణలు చేయాలని అనుకుంటే ఆ రోజే చేసేవాళ్లమని అన్నారు కార్పొరేటర్ ఎప్పుడూ, డెవలప్మెంట్ గురుంచి పాటుపడతారని అన్నారు .

# మహంకాళి నగర్ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్లో రెండు గల్లీలలో సీసీ రోడ్ల నిర్మాణం చాలా కాలం నుండి పెండింగులో ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి మహంకాళి నగర్ కాలనీ లో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ఇప్పటికే నిధులు మంజూరై ఉన్నాయి కాబట్టి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, సంతోష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

# కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ

- గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది
- 1400 కోట్లతో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి
- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల గీత కార్మికులకు కాటమయ్య రక్షన కిట్ల ను పంపిణీకి ముఖ్య అతిధులుగా విచ్చేసి లబ్ధిదారులుకు పంపిని, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. .కల్లు గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఆధునిక టెక్నాలజీ తో రూపొందించిన కిట్లను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. బీసీ కార్పొరేషన్, ఎక్సైజ్ శాఖల ద్వారా తెలంగాణ కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం సహకారంతో సేఫ్టీ కిట్ల ను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. గీత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కుల వృత్తుల కు చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, మోత్కూర్ మార్కెట్ చైర్మన్, మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు, తుంగతుర్తి పిఎ తిరుమలగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ చాగంటి రాములు,సిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎక్సైజ్ శాఖ అధికారులు,వివిధ మండలాల నుంచి వచ్చిన కాటమయ్య రక్షణ కిట్ల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీఎంజేఎఫ్ రెండవ మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మందుల సామేల్



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో టీఎంజేఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభల పోస్టర్ కరపత్రాన్ని ఆవిష్కరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత, మాదిగ జాతి ముద్దుబిడ్డ, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్. ఈనెల ఆగస్టు 12న తెలంగాణ మాదిగ జర్నలిస్టు పోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ ఆధ్వర్యంలో జరగబోయే రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయుటకు తుంగతుర్తి నియోజకవర్గంలో పనిచేస్తున్న మాదిగ జర్నలిస్టులంతా ఐక్యమై ఈ యొక్క మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. మాదిగ జర్నలిస్టులకు జరుగుతున్న అవమానాలను, అన్యాయాలను సంఘటితంగా పోరాడేటందుకు అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా మాదిగ జర్నలిస్టులను తీసుకుని మా జర్నలిస్టులకు రావలసిన అక్రిడేషన్లు , ఇళ్ల స్థలాలు, ఇండ్లు, తమ పిల్లలకు ప్రవేట్ పాఠశాలల్లో ఉచితంగా విద్యను రాయితీ అందించాలని తుంగతుర్తి నియోజకవర్గ మాదిగ జర్నలిస్టులు ఈ సందర్భంగాగవర్నమెంట్ ను కోరారు . ఈ కార్యక్రమంలో, ఆకారపు ఎల్లయ్య, కొండగడుపుల లక్ష్మణ్,ప్రవీణ్, నాగయ్య, జేరిపోతుల రాము, దున్నపోతుల లక్ష్మణ్, కొండగడుపుల ఎల్లయ్య, పోతరాజు వెంకన్న, వంగాల వెంకన్న, ఇరుగు సైదులు, తలకమళ్ళ నాగమల్లు, తదితరులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (30-07-2025)12_times of varha main (13-2).qxd 7/31/2025 6:17 AM Page 8

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 31-07-2025


## భువనగిరి మార్కెట్ కమిటీ

# గంజ్ యార్డ్ కబ్జాలకు గురైందా?

- ఆరు దశాబ్దాల నాటి రైల్వే స్టేషన్ ముందున్న చిత్తారి బంగ్లాలో వరి ధాన్యాల అమ్మకాలు
- 1961లో 3ఎకరాల 20గుంటల ప్రభుత్వ భూమిలో భువనగిరి గంజ్ యార్డ్ ఏర్పాటు
- వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాల కోసం ప్రభుత్వం వంద గజాల స్థలాల కేటాయింపు
- అప్పటి సబ్ కలెక్టర్ ఏ ఎన్ తివారి ఆధ్వర్యంలో 1968-71లో భువనగిరిని అగ్రో ఇండస్ట్రియల్ టౌన్‌గా గుర్తించిన ప్రభుత్వం
- కేటాయించిన భూముల్లో స్థిర వ్యాపారం చేస్తున్నారు స్థానికేతరులు
- ప్రభుత్వం కేటాయించిన మూడు ఎకరాలు 24 గుంటల భూమిలో స్థిర వ్యాపారం ఏర్పాటు చేసుకున్న స్థానికేతరులే!
- చిన్నగంజ్, పెద్దగంజ్‌లో బహుళ అంతస్తుల భవనాలపై అనుమానాలు
- ఎన్‌ఓసీలు లేకుండా నిర్మాణాలు? లింక్ డాక్యుమెంట్లు లేవన్న ఆరోపణలు
- కేవలం మున్సిపల్ ఇంటి నెంబర్లతోనే క్రయ విక్రయాలు?నిర్మాణాలు??
- లైసెన్స్ ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించాలని పరోక్ష ఆదేశాలా?
- గంజ్ యార్డులో చిరు వ్యాపారస్తులకు చోటు లేదా?
- ప్రభుత్వం కేటాయించిన 3ఎకరాల 20 గుంటల భూమి సర్వే చేసి, బహుళ అంతస్తుల భవనాల డాక్యుమెంట్లను పరిశీలించాలని డిమాండ్
- మార్కెట్ కమిటీ కార్యాలయంలో విస్తరణపై ఫైళ్ల వివరాలు ఎక్కడ?
- మార్కెట్ కమిటీ చైర్మన్ విష్పక్షపాతంగా వ్యవహరిస్తారా? షావుకారుల వైపు ఉంటారా??

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాజధానికి కూత పెట్టు దూరంలో, రైల్వే ట్రాక్ సమీపాన కలిగి ఉన్న చారిత్రాత్మక భువనగిరిలో ఆరు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వం రైతు ధాన్యం కొనుగోలు యార్డును రైల్వే స్టేషన్ ఎదురుగా చిత్తారి బంగ్లా లో వ్యవసాయ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు



చేసింది. అప్పట్లో భువనగిరి విక్రయ కేంద్రానికి రైతులు పండించిన ధాన్యాలను విక్రయించుకునేందుకు ఎడ్ల బండ్ల పై సుదూర ప్రాంతాల నుండి వచ్చేవారు. భువనగిరి శివారు అడవి ప్రాంతంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఉండటంతో రైతులు అసౌకర్యానికి గురయ్యే వాళ్ళని పూర్వీకులు తెలిపారు. రైతుల సౌలభ్యం కోసం భువనగిరి రైల్వే ట్రాక్ సమీపాన కలిగిన 3 ఏకరాల 24 గంటల ప్రభుత్వ భూమిలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంగంజ్ మార్కెట్ ను ఏర్పాటు చేయాలని అప్పటి తాలూకా అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో వారు ఈ ప్రాంతంలో వెలసిన చెట్లను నరికి రైతుల సౌలభ్యం కోసం గంజ్ యార్డ్ గా ఏర్పాటు చేశారని తెలిసింది. మెయిన్ గంజ్ యార్డ్ లో రైతుల కోసం అప్పటి తాలూకా అధికారులు ఒక వ్యవసాయ బావిని, రైతుల బండ్లు, పశువులు ఉండే ప్రదేశంలో మరో నీళ్ల బావిని అధికారులు ఏర్పాటు చేసారు.1968-1971 లో ప్రభుత్వం అప్పటి భువనగిరి సబ్ కలెక్టర్ ఏ ఎన్ తివారి సారిద్యంలో వేసిన కమిటీ పాయింట్ అర్బన్ సర్వే నిర్వహించి ఉమ్మడి నల్గొండ జిల్లా భువనగిరి తాలూకా లో నిర్వహించబడుతున్న వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని క్లాస్ III ప్రైమరీ అసిస్టెంట్ కం ట్రేడ్ కామర్స్, మరియు ఆగ్రో టౌన్ గాగుర్తించింది. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపింది. నాటినుండి అన్నదాతల ప్రయోజనాలను రక్షించడానికి, వారు పండించిన ధాన్యాలను విక్రయించేందుకు భువనగిరి గంజ్ గా నామకరణం చేసింది.ఈ మార్కెట్ కు అన్నదాతలు దేవరకొండ సూర్యాపేట తిరుమలగిరి, జనగామ తదితర ప్రాంతాల నుండి రైతులు ఎడ్లబండ్లపై వారు పండించిన ధాన్యాలను విక్రయించుకునేవారు, అప్పట్లో భువనగిరి గంజ్ ధాన్యపు రాసులతో, ఎడ్ల బండ్లతో, హమాలీల తో, బండి ఎడ్ల కు నాళ్ళు కొట్టే కమ్మరి వారితో కిటకిటలాడేది. అప్పట్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన గంజ్ ప్రాంతంలో దుకాణాలను వేసుకుని వడ్ల వ్యాపారం నిర్వహించుకునేందుకు ముందుకు వచ్చిన పదిమందికి వంద చదరపు గజాలు చొప్పున స్థలాలను కూడా కేటాయించినట్లు నాటి అధికారులు తెలుపుతున్నారు. అంతే గాక దిగువ గంజ్ లో సుదూర ప్రాంతాల నుంచి ధాన్యంతో ఎడ్లబండ్లతో వచ్చిన రైతుల వారి బండ్లు, పశువుల సౌకర్యార్థం ప్రభుత్వ చిన గంజ్ ను కేటాయించింది. అప్పట్లో భవనాలు ఏమి ఉండనట్లు చరిత్ర పుటలు తెలుపుతున్నాయి. అప్పట్లో మంచాల కుటుంబం ఒక్కటే భువనగిరి పాత ఊరిలో స్థిర నివాసం ఉండేవారు, ఆ కుటుంబం ఒక్కటే గంజ్ లో వ్యాపారం చేసేందుకు ముందుకు వచ్చారు. కాలానుగుణంగా బీబీనగర్ నుండి పొద్దుటూరు ఫ్యామిలీ,బీబీనగర్ మండల పరిధి లోని నాయినేని పల్లి గ్రామం నుండి రాంకోటి కుటుంబం, రాజపేట నుండి పబ్బ ఫ్యామిలీ, తుక్కాపూర్ నుండి బచ్చు ఫ్యామిలీ, ఘట్కేసర్ నుండి పెద్దిస్ ఫ్యామిలీ,



భువనగిరి గంజ్‌లో వెలసిన బహుళ అంతస్తులు భవనాలు

యాదగిరిగుట్ట మల్లాపురం నుండి రంగా ఫ్యామిలీ, వర్ధమాన్ కోట నుండి నవత రాము ఫ్యామిలీ, అదేవిధంగా ఇతరేతర ప్రాంతాల నుండి, జూలూరు, కస్తూరి కుటుంబం, చందా ఈశ్వర గుప్త సెట్ లు వ్యాపార నిమిత్తం భువనగిరి గంజ్ తరలివచ్చి అంచలంచెలుగా వ్యాపారులు చేసుకుంటూ స్థిర నివాసాలను ఏర్పాటు చేసుకున్న వారందరూ అప్పట్లో నాన్ లోకల్ వాసులే.అప్పట్లో గంజ్ ధాన్యపు రాసులు, కందులు, వేరుశనగ, చింతపండు, జొన్నలు, పెసర్లు, అమ్మకానికి వచ్చేవి, వీటితోపాటు గంజ్ లో బియ్యం షాపులో, కిరాణం, నూనెలు, బంగారం, దుకాణాలతో కలకల లాడేది. వర్తకుల సంక్షేమం కోసం వర్తక సంఘం భవనాన్ని కూడా ఏర్పాటు చేసింది. అనేకమంది వ్యాపారస్తులు భువనగిరి డివిజన్లో 12 మిల్లర్లు రైస్ మిల్లులను కూడా వ్యాపారస్తులు నిర్మించు కోవడం గమనార్హం. కాలాన్ని గుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ చట్టాలలో మార్పులు చేస్తూ ప్రతి నియోజ కవర్గం కేంద్రాలలో వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ పాలక మండళ్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సరి కొత్త విధానాల కాలానుగుణంగా రైతులు పండించిన ధాన్యాలను విక్రయించు కునేందుకు ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో అప్పట్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులలో ధాన్యం రాక వెలవెల బోతున్నాయి, వ్యాపారస్తుల లారీలు, డీసీఎం వాహనాల పార్కులుగా మిగిలిపోతున్నాది, ప్రభుత్వ భూసార కేంద్రాలు అధికార సంబంధి లేక మూతపడ్డాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు భువనగిరి మార్కెట్ యార్డులో కలిగి ఉన్న 3 ఎకరాల 24 గుంటల భూమి లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టాలన్న ముందుగా వైఎస్ఆర్ మార్కెట్ కమిటీ అధికారులతో ఎన్ ఓ సి ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుంది. అంతేగాక వారు నిర్మించబోవు, నిర్మించిన బహుళ అంతస్తుల భవనాల క్రయ విక్రయాల దస్తావేజులు, లింకు దస్తావేజుల ప్రతులు మార్కెట్ కమిటీ అధికారు లకు సమర్పించాల్సింటుంది. తదనంతరం మార్కెట్ కమిటీ అధికారులు జారీ చేసిన ఎన్‌ఓసి తో మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్లను టాక్స్



భారీ వాహనాల పార్కింగ్‌గా మారిన గంజ్

వసూళ్ల కోసం కేటాయిస్తారు. అయితే మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది మార్కెట్ కమిటీ నిబంధనలను పాటించకపోవడం, లేక వారికి తెలియకపోవడం, లేకపోతే తమ జీవితాలు తమకు వస్తున్నాయి తమకు ఎందుకులే అని అలసత్వంతో వ్యవహరించడం జరుగుతుందని టైమ్స్ అఫ్ వార్త పరిశీలనలో తెలిసింది. అంతేగాక భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ (చినగంజ్- పెదగంజ్) కు సంబంధించిన వివరాలు అడగగా పాత ఫైళ్ల విషయం తమకు తెలియదని,గతంలో జరిగిన లావాదేవీల ఫైంళ్ళు కూడా తమకు తెలియవని మార్కెట్ కమిటీ సెక్రటరీ, ఇతర సంబంధిత అధికారులు వివరించడం ఆశ్చర్యాన్ని కోల్పోతుంది. అంతేగాక గతంలో వారి పరిధిలో ఉన్న కమిషన్ ఏజెంట్లు, అమాలీల అగ్రిమెంట్ పత్రాలు,మింజుంలా చిన్న గంజ్ పెద్ద గంజ్ లో ఉన్న బహుళ అంతస్తుల భవనాల వివరాలు, వ్యాపార సముదాయాల వివరాలు, రైతులతో ఆనుసందానం కలిగిన పెస్టిసైడ్ వ్యాపారస్తుల, వారి గోదాంల వివరాలను స్థానిక ఎమ్మెల్యేకు, మార్కెట్ కమిటీ చైర్మన్ కు అందించకపోవడం లో అధికారుల అంతర్యం పై పలు అనుమానాలు కలుగుతున్నాయి, అంతేగాక మార్కెట్ కమిటీ చైర్మన్ గంజ్‌లో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఏనాడు పర్యటించి వివరాలు తెలుసుకోవడంలో ఉత్సాహం చూపకపోవడం గమనార్హమని పలువురు చర్చించుకుంటున్నారు.అంతేగాక గంజ్ ఏరియాలో కలిగి ఉన్న 3 ఎకరాల 24 గంటల ప్రభుత్వ భూములలో లైసెన్స్ పొందిన కమిషన్ ఏజెంట్లు ఎందరు? ఇతరేతర వ్యాపారస్తుల మార్కెట్ కమిటీ ఎన్ ఓ సి తో నిర్మించిన భవనాలు ఎన్ని ఉన్నాయి, వారు కలిగి ఉన్న డాక్యుమెంట్లు సంబంధిత అధికారులు అనుమతులు కలిగి వ్యాపారాలు నిర్వహిస్తున్నారా, చిరు వ్యాపారస్తులు దుకాణాలను ఏర్పాటు చేసుకోవడం పై ఏమైనా నిషేధాలు ఉన్నాయా?, లైసెన్స్ ఫీజు కట్టుతో గంజ్ ఏర్పాటైన నాటినుండి అనుసరిస్తున్న విధానం గురించి కార్యాలయ సెక్రెటరీ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేగాక ప్రభుత్వ గంజ్ కలిగి ఉన్న మార్కెట్ యార్డ్ లో ప్రభుత్వ భూమి ఎంత, ప్రైవేట్ ప్రాపర్టీ ఎంత ఉందన్న విషయాన్ని సెక్రటరీ, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రజలకు తెలపాలని వ్యవసాయ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. చిరు వ్యాపారస్తులు గంజ్ కు చెందిన ప్రభుత్వ స్థలాలలో వ్యాపారం చేసుకోకూడదన్న నిబంధనలు ఏమైనా ఉంటే వాటిని ప్రభుత్వ అధికారులు బహిరంగంగా వివరించవచ్చు కదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంతేగాక ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ భూమి వివరాలు సేకరించేందుకు ఎందుకు ప్రయత్నం చేయడం లేదని పలువురు బాహాటంగా ఆయన వ్యవహార శైలినీ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ, గంజ్ కు సంబంధించిన భూసేకరణ ఫైల్ తీసి ఆరు దశాబ్దాల క్రితం భువనగిరి గంజ్ ఏర్పాటు సందర్భంగా దుకాణాల ఏర్పాటు కోసం ఎవరెవరి పేరా ఎంతెంత భూమి కేటాయించడం జరిగిందో, వారి వివరాలు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి తో పాటు, మార్కెట్ కమిటీ చైర్మన్ కు, పాలకవర్గ సభ్యులకు కార్యాలయ సెక్రెటరీ అందజేయాలని పలువురు కోరుతున్నారు.

---

## స్పాట్ అడ్మిషన్‌లను సద్వినియోగం చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని ప్రభుత్వ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి, ఎంపీసీలలో ప్రవేశానికి ఈనెల 31వ తేదీ లోగ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశం తెలిపారు. స్పాట్ అడ్మిషన్ ద్వారా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ పరామర్శించిన బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

భిక్కనూరు మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిరుమల్ రెడ్డితల్లి లింగవ్వ గత శనివారం అనారోగ్య కారణాలతో మృతి చెందారు . ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మరియు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే రేవుల సురేందర్ , కిషన్ రావు, రామ్ రెడ్డి , తదితరులు తిరుమల్ రెడ్డి, స్వగృహంలో పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి ఎక్స్ ఎంపీటీసీ సభ్యుడు కోడూరు సాయ గౌడ్ పాల్గొన్నారు.



## అటవీ భూముల పై జాయింట్ సర్వే..

రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామ శివారులలో ఉన్నటువంటి అటవీ భూములు సర్వేనెంబర్ 491, 563 ఉన్న భూములను స్థానిక గ్రామస్తులు సాగుచేస్తున్నారు .అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో జాయింట్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు,రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ 13 వ ఆవిర్భావ దినోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భిక్కనూరు మండల కేంద్రంలోని చౌరస్తా లోతెలంగాణ విద్యార్థి పరిషత్,13వ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు భరత్ రాజ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కార్తీక్, భరత్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. అధ్యక్షుడు భరత్ రాజ్ మాట్లాడుతూ విద్యాసంస్థలు ఎటువంటి సమస్యలు ఉన్న పోరాటం చేస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వేగంగా నిర్మించుకోవాలి

-మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



భిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వేగంగా నిర్మించుకోవాలని భిక్కనూర్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ సూచించారు. బుధవారం పెద్ద మల్లారెడ్డిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఇండ్లులేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
31-07-2025



# కల్తీ కల్లు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి..

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి వినతి -సిపిఎం డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కల్తీ కల్లు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమానికి సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలపురం రాజశేఖర్ కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ కూకట్పల్లి మండల ప్రాంతంలో హైదర్ నగర్,ఎల్లమ్మబండ, భాగ్యనగర్ కాలనీ, ఇంద్రానగర్,ఇంద్ర హిల్స్ తదితర బస్తీలలో ఉన్నటువంటి కల్లు కాంపౌండ్లలో అల్ఫా జోలం, క్లోరోఫామ్, డైజోఫామ్ తదితర మత్తు పానీయాలు మురికినీటిలో కలిపి కల్తీ కల్లు తయారు చేసి అమ్మటం మూలంగా దాని త్రాగటం వలన పరిసర ప్రాంతాల 14 మంది ప్రజల ప్రాణాలు పోయాయని ఇంకా వందలాది మంది అనారోగ్యానికి గురై ప్రైవేటు, ప్రభుత్వ ఆసు పత్రులలో చికిత్స పొందుతున్నారన్నారు. నిరుపేదలు రోజు కూలినాలు చేసుకునే కష్టజీవులు ప్రైవేట్ హాస్పిటల్లో లక్షల రూపాయలు ఫీజులు అవుతున్నాయని వాటిని భరించే స్తోమత వారికి లేదన్నారు. అయినా కానీ తమ ప్రాణాలు కాపాడు కోవడం కోసం అప్పులు చేసి వైద్యం చేయించు కుంటున్నారని అన్నారు ఇలాంటి నిరుపేద కుటుంబాలను ప్రభు త్వాలు ఆదుకోలేక పోగా యాజమాన్లకు తొత్తులుగా వ్యవహరిస్తూ ఇప్పటివరకు నష్టపరిహారం బాధితులకు చెల్లిస్తామని ముందుకు రాలేదని అందుకే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం కుకట్పల్లి మండల కమిటీ తరపున కలెక్టర్ ఆఫీస్ వద్ద ఆందోళన,ధర్నా కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిదుర వీడి కల్లు కాంపౌండ్ల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలన్నారు చనిపోయిన వారి కుటుంబాలకు 30 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, చికిత్స పొందుతున్న వారికి ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కల్తీకల్లును నిషేధించాలని అన్నారు. 14 మంది చావు కు కారణమైన యాజమాన్యంపై హత్య నేరం కింద కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కల్తీకల్లు సేవించడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చి ప్రాణాలు ఎలా పోతున్నాయో ప్రభుత్వ అధికారులు బస్తీ లలో అవగాహన సదస్సులు పెట్టి వివరించాలని అన్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ప్రతిరోజు కల్లు కాంపౌండ్లలో ఉదయం సాయంత్రం రెండు పూటలు తనిఖీలు చేపట్టాలని తెలిపారు కల్తీ కల్లు తయారీకి ఉపయోగపడే రసాయనాలను నిషేధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో తినే అన్ని ఆహార పదార్థాల్లో మంచి నూనె అల్లం పేస్ట్ కారం పాలు బిర్యాని ఫాస్ట్ ఫుడ్ తదితర ఆహార పదార్థాలలో కల్తీ జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.తదనంతరం జాయింట్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పల్లి ధర్మారావు, బి.రాములు,వి. లక్ష్మి పతిరావు, జె.మల్లేష్, తమ్మినేని కృష్ణారావు, రాఘవరావు బాధితులు నాగరాజు,వెంకటేష్,రాణి, రవి,భీమ్రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడు పైడి ఎల్లారెడ్డి దిష్టి బొమ్మ దహనం



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా వద్ద బుధవారం నాడు బంజారా జేఏసీ గిరిజన నాయకులు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీసీ, ఎస్టీల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను ఖండిస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు జేఏసీ గిరిజన నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాయితీ లాభనా లను బీసీల నుండి ఎస్టీ జాబితాలో చేర్చాలని పైడి ఎల్లారెడ్డి బీజేపీ కేంద్ర మంత్రులతో కలిసి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇది అమాయకమైన ఎస్టీ గిరిజనుల కడుపు మీద కొట్టడమేనని, దురుద్దేశపూర్వకమైన చర్య అని ఆందోళన వ్యక్తం చేశారు.ఇకనైనా ఇలాంటి చిల్లర పనులు మానుకోవాలని గాంధారి మండల జేఏసీ గిరిజన నాయకులు పైడి ఎల్లారెడ్డిని హెచ్చరించారు. లేనియెడల తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన జేఏసీ నాయకులు నేనావత్ మోజిరామ్, భాగ్య నాయక్, జిల్లా అధ్యక్షులు బాదావత్ ప్రేమ్ దాస్, ప్రధాన కార్యదర్శి దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం : జగదీశ్వర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లక్ష్మి గణపతి దేవాలయం ప్రాంగణం విద్యావాణి పాఠశాల నందు చెప్పటాల్సిన అభివృద్ధి పనులపై స్థానిక డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్, జిహెచ్ఎంసీ అధికారులు, స్థానిక కాలనీ ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇంచార్జి మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు నేతృత్వంలో ముందుకు సాగుతున్నామని,తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మౌలికవసతుల కల్పన కోసం కృషి చేస్తామని,అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోసిన్,ధర్మారావు, సురేష్ గౌడ్, రాములు,కృష్ణ,ప్రసాద్,వెంకటేష్,అనంత్ రామ్,శ్రీనివాస్,రాజు,మహిళలు, పాల్గొన్నారు...

## రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ గాజులరామారంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర యాదవ కులం పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, వారి శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పరామర్శించిన దోమకొండ మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బైండ్ల భూపతిని దోమకొండ మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్, ఎక్స్ ఎం పి టి సి ,నల్ల శ్రీను, బుధవారం పరామర్శించారు. ఇటీవల ఆయన గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసు కున్న తిరుమల్ గౌడ్, శ్రీనివాస్, ఆయన ఇంటికివెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ప్రక్కనగల నాయి బ్రాహ్మణ ఫంక్షన్ హాల్ లో సిపిఐ బాన్సువాడ మండల నాల్గవ మహాసభ సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు అధ్యక్షతన బుధవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ విచ్చేసి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆమె ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడం కొరకు సిపి పార్టీ శ్రేణులుఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్మికులు సాధించుకున్న చట్టాలను బడా కార్పొరేటర్లకు అనుకూలంగా చట్టాలలో సవరణ చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆమె విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు సాధించిరాజ్యాంగాన్ని మారుస్తానని అనుకున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ పరివారశక్తులు ప్రజలు ఎన్నికలలో బుద్ధి చెప్పారని, ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ, బీహార్లో నితీష్ కుమార్ మద్దతుతో కేంద్రంలో ప్రభుత్వం నడుస్తుందని ఆమె తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పని గంటలు పెంచుతూ జీవో తీసుకురావడం విచారకరమని దీనిని వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజా అనుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వానికి సూచించారు. సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఒంటెద్దు పోకడలు ప్రజావేదిక నిర్ణయాలతో ఆ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు మట్టి కరిపించారని ఆయన తెలిపారు.రానున్న కాలంలో సిపిఐ పార్టీ బలోపేతంకు పార్టీ శ్రేణులు ప్రజాసంఘాలనాయకులు సభ్యులు కృషి చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోసిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు, డి .శంకర్, అశోక్ గౌడ్, టి. శ్రీనివాస్, సర్దార్, శివాజీ, రాజు, భూమయ్య, సాయిలు, హనుమాన్లు, అంజయ్య, సుశీల, గంగామణి, రజియా బేగం, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి పరీక్షలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్





భిక్కనూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కంటి పరీక్షలు నిర్వహించినట్లు...ఆప్తాల్మిక్ అధికారి రవీందర్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ...కంటి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి చూపు మందగించిన వ్యక్తులకు అద్దాలు వాడాలని సూచించినట్లు పేర్కొన్నారు.తీవ్రమైన కంటి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులను ఆపరేషన్ నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి సిఫార్సు చేశామని తెలిపారు.అదే విధంగా వైద్యాధికారి,హేమీమా మాట్లాడుతూ..మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి బుధవారం మరియు శనివారం ఏడు ఉపకేంద్రాలలో వ్యాక్సినేషన్ చేయబడుతుందని, ఇందులో గర్భిణీలు, శిశువులు వృద్ధులకు కావలసిన వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని, వారికి అవసరమైన మందులు కూడా ఇస్తున్నామని ఆమె తెలిపారు.అన్ని రకాలుగా రోగులకు సేవలు అందించడానికి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ , హేమిమా , వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మార్కింగ్ చేసి ప్రొస్డింగ్ కాఫీ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండల కేంద్రంలోని ఎస్సీ వాడలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సంబధించిన మార్కింగ్ చేసినట్లు ఎంపీడీవో రఘు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను గుర్తించి వేగవంతంగా పనులు ప్రారంభించేలా చూడాలని తెలిపారు . అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంబిగ హన్మండ్లు చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాఫీ అందచేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అశోక్ , పంచాయతీ కార్యదర్శి బలరాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన కాసుల బాలరాజు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్లో గల సబర్మతి ఆశ్రమాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు సందర్శించారు. ఆశ్రమం పనితీరును పరిశీ లించారు. ఆశ్రమం నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట రాష్ట్ర ఇండస్ట్రీస్ అధికారులు, ఆశ్రమం నిర్వాహకులు, తదితరులు, ఉన్నారు.

## 25శాతం సుంకాలు

ఇంతకాలం భరించాల్సి వ చ్చింది. ఇప్పుడు ట్రేడ్లో ఉండాల్సిన రీతిలో ఉం టామని , ఆగ స్టు 1 నుంచి చూడండని ట్రంప్ హెచ్చరించారు. భారత్ నుంచి అత్యధిక సుంకాలు ఉన్నందునే తాము ఇంతకాలం తక్కువ స్థాయిలో వాణిజ్యం సాగిస్తోందని విశ్లేషించారు. భారత్ రష్యా తో ప్రత్యేకించి సాగిస్తోన్న సైనిక , రక్షణ భద్రతా వ్యవహారాల లావాదేవీలను తాము గమనిస్తూ వస్తున్నామని , ఉక్రెయిన్లో ఊచకోతకు దిగుతున్న రష్యాతో బేరసారాలు వద్దని హెచ్చరించామని అయితే వినకపోవడం ఇప్పటి తమ చర్యకు దారితీసిందని ట్రంప్ వివరించారు. నిజానికి ట్రంప్ ఏప్రిల్లోనే భారత్పై 26 శాతం సుంకాల విధింపు చర్యకు దిగారు. అయితే తరువాత ఈ నిర్ణయం అమలు నిలిచిపోయింది. ఇప్పుడు భారత్పై భారీ సుంకాల నిర్ణయం తరువాత భారతదేశం వెంటనే దీనిపై సమీక్షించేందుకు సిద్ధం అయింది. విదేశాంగ మంత్రి జైశంకర్, వాణిజ్య మంత్రి పియూష్ గోయల్తో సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999